# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 01 మార్చి, 2026 | పేజీలు : 08


## న్యాయమూర్తిని మర్యాద పూర్వకంగా కలసిన కలెక్టర్



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, సిద్దిపేట జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి పుల్ల కార్తిక్‌ను జిల్లా కలెక్టర్ హైమావతి మర్యాద పూర్వకంగా కలసి పూలమొక్కను అందచేశారు. శనివారం హైకోర్టు న్యాయమూర్తి సిద్దిపేట జిల్లాకు వచ్చిన సందర్భంగా మినర్వ హోటల్‌లో కలెక్టర్ హైమావతి మర్యాద పూర్వకంగాకలిసారు. ఆనంతరం జిల్లాకోర్టులో న్యాయశాఖ అధికారులు,సిబ్బంది న్యాయ విషయాల సంబధిత కాన్ఫరెన్స్‌లో పాల్గొని పలు విషయాలపై చర్చించారు.

### భూ రికార్డులకు రైతులకు, యుజమాన్యులకు
# భరోసా కల్పించేలా లైసెన్స్ సర్వేయర్లు

కలెక్టర్ హైమావతి




**ప్రజాపక్షం/ సిద్దిపేట :** భూ రికార్డులపై రైతులకు, యజమాన్యులకు భరోసా కల్పించేలా లైసెన్స్ సర్వేయర్లు పనిచేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో కాన్ఫరెన్స్ హాల్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న 110 సర్వేయర్లు ధృవీకరణ లైసెన్స్ పత్రాలను అందచేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ పేద ప్రజల కష్టాలను తొలగించేందుకు రైతుకు చుట్టుంగా ఉండేవిధంగా అద్బుతమైన భూభారతి చట్టం ప్రభుత్వం ప్రవేశపెడుతుందన్నారు. రెండవ విడుతలో సర్వేయర్ అభ్యర్థులను శిక్షణ అందించి పరీక్షలకు ఆధారంగా ఉత్తీర్ణత సాధించి జిల్లాలో అర్హత సంపాధించిన 110 మంది అభ్యర్థులను లైసెన్స్‌లను పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. లైసెన్స్ సర్వేయర్లను మండలాల వారిగా అందుబాటులో ఉన్న భూమిని ఆధారంగా అలాట్‌మెంట్ చేస్తామన్నారు. భూములు ఉన్న రైతులకు భరోసా కల్పించేందుకు భూ భారతి చట్టం అమలు కోసం సర్వేయర్లకు ఆధునిక సాంకేతిక వినియోగించేందుకు సామాగ్రి ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సర్వే ల్యాండ్ సుదర్శన్ సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు జరపాలి




**ప్రజాపక్షం/భూపాలపల్లి:** ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తుతో త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు.శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆధ్వర్యంలో నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, విసిబుల్ పోలీసింగ్‌తో నేరాల నియంత్రణ విధుల్లో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ సమావేశంలో అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్, నాన్‌గ్రేవ్, ఎస్సీ, ఎస్టీ, మిస్సింగ్ కేసుల వివరాలను సమగ్రంగా సమీక్షించారు. ప్రతి కేసులో నాణ్యమైన, వేగవంతమైన దర్యాప్తు జరగాలని, బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి ఆలస్యం ఉండకూడదని స్పష్టం చేశారు. అత్యాచార, పోక్సో కేసులను నిర్ణీత గడువుల్లో పూర్తి చేసి నిందితులను కోర్టు ముందు నిలపాలని ఆదేశించారు.జిల్లాలో లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ సిద్ధం చేసి అమలు చేయాలని, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులు పెండింగ్‌లో ఉన్న కేసులను తక్షణమే పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి పురోగతి సాధించాలని, సీసీ కెమెరాల వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విసిబుల్ పోలీసింగ్ అమలు చేస్తూ ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే, పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను ఓపికగా విని, సమయానుకూలంగా స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, సీఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



### ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం
# అందించేందుకు కృషి

**ప్రజాపక్షం/స్టేషన్‌ఘనపూర్:** చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎంపీకి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణోత్సవ కార్యక్రమాలను తిలకిస్తూ భక్తులతో కలిసి భక్తిసేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. చిల్పూర్ గుట్ట ఆలయం ప్రాంత ప్రజలకే కాకుండా పరిసర జిల్లాల భక్తులకు కూడా ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ లక్ష్మి ప్రసన్న, దేవస్థాన చైర్మన్ శ్రీధర్ రావు, ధర్మకర్త మండలి సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, అర్చకులు ఆలయ సిబ్బంది, అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# డ్రైవర్లకు ఉచిత కంటి వైద్యశిబిరం



**ప్రజాపక్షం/కేసముద్రం:** కేసముద్రం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్స్‌లో శనివారం రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా పోలీస్ శాఖ చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా ఎస్పి డా.శబరీష్ ఐపిఎస్ ముఖ్య అతిధిగా హాజరై కేసముద్రం పోలీసుల ఆధ్వర్యంలో డా.అగర్వాల్ హస్పిటల్ వారి సౌజన్యంతో ఆటో, లారీ, ట్రాక్టర్ డ్రైవర్‌లకు ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ వాహనాలను నడిపే ప్రతి డ్రైవర్‌కు స్పష్టమైన కంటి చూపు అత్యంత అవసరమని, కంటి చూపు లోపాలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమన్నారు. వాహనాలను నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, అధిక వేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ నివారించాలని, అధికలోడ్ తో ప్రయాణించడం ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లే వారు నిద్రమత్తులో వాహనం నడపకూడదన్నారు. అనంతరం జర్నలిస్టులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి అడ్మిన్ గంద్రతి మోహన్, సిఐ సత్యనారాయణ, ఎస్ఐలు క్రాంతి కిరణ్, రమేష్‌బాబు, కరుణాకర్, నరేష్, వైద్య బృందం, డ్రైవర్లు పాల్గొన్నారు.

## చలో డిల్లీ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/జనగామ :** కరెన్సీపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని ఈ నెల 12న తలపెట్టిన చలో ఢిల్లీ వాల్ పోస్టర్ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట కవిత శనవారం ఆవిష్కరించారు. కరెన్సీ నోటుపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జెరిపోతుల పరశురామ్ ఆధ్వర్యంలో చేపట్టనున్న ఈ కార్యక్రమానికి కవిత సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ అంబేద్కర్ జాతి మేల్కొలుపు కోసం ఎంతో చేశాడన్నారు. 1921లో ఇంఫీరియల్ బ్యాంక్ కుప్పకూలిన క్రమంలో రూపాయి పరి ష్కారం కోసం ఇండియన్ బ్యాంకింగ్ పుస్తకాన్ని వ్రాసి హిల్టాన్ యాంగ్ కమీషన్, రాయల్ కమీషన్, సైమన్ కమీషన్‌కు ఇవ్వడం జరిగిందన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఏర్పాటుకు ముఖ్య కారకులు అంబే ద్కర్ అని ఆయన ఫోటో తప్పక కరెన్సీ నోట్లపై ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కరెన్సీపై అంబే ద్కర్ ఫోటో ముద్రించకపోవడం అంటే రాజ్యాం గాన్ని విస్మరించడమే అన్నారు. ఈ కార్యక్రమంలో కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితినాయ కులు యాకన్నా, స్వామి, మధు పాల్గొన్నారు.

## చట్టాలు మన రక్షణ కవచాలు: సర్పంచ్

**ప్రజాపక్షం/కొడకండ్ల:** భారత రాజ్యాంగం ఏర్పా టుచేసిన చట్టాలు భారత ప్రజలందరికీ రక్షణ కవ చాలు అని కొడకండ్ల సర్పంచ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రం లోని మాల కాలనీలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ఎస్సీలకు చట్టాలపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆమె రెవెన్యూ అధికారు లతో కలిసి పాల్గొని మాట్లాడుతూ మన రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు ఇచ్చిందన్నారు. ముఖ్యంగా షెడ్యూల్ కాస్ట్‌వారికి రక్షణ కల్పించ డానికి ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చింద న్నారు. మన గ్రామం వివక్ష లేని, సమానత్వంతో కూడిన గ్రామంగా అందరం కలిసికట్టుగా పనిచే స్తేనే ఇది సాధ్యం అవుతుందన్నారు.

## బాధిత కుటుంబానికి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రానికి చెందిన మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెంద డంతో కుటుంబ సభ్యులను అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరామర్శించి బియ్యం నిత్యావసరా లను అందజేశారు. సహకరించిన చిదురాల శ్రీని వాస్ (గద్దం) టీచర్‌కు ట్రస్ట్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, కోశాధికారి ఒగ్గె కుమార స్వామి, మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్లమ్మ తల్లి ఆలయ శంకుస్థాపన

**ప్రజాపక్షం/మరిపెడ:** మహబుబాబాద్ జిల్లా మరి పెడ మండలం ఆజ్మీర తండ జి.పి పరిధిలో శనా వారం గ్రామ సర్పంచ్ ఆజ్మీర రవి అధ్వర్యంలో శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయనిర్మణానికి, ఆయన ఉచితంగా ఇచ్చిన భుమిలో అర్చకులు,పండితులు వెదమంత్ర లతో హోమం నిర్వహించి శంకుస్థాపన చెశారు. కాగా గ్రామంలొని ప్రతి ఇంటి నుండి నవధాన్యలు, పూజా ద్రవ్యలు తెచ్చి సమర్పించారు. ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమనికి డొర్నకల్ ఎమ్మెల్యె సతిమని డాక్టర్ ప్రమీల, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డి లు హజరయ్యరు. అనంతరం సర్పంచ్ అతిధులను శాలువతో సన్మ నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కర్శక ర్తలు,తండవాసులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ప్లేట్స్, గ్లాస్, కవర్లను నియంత్రించి ప్రజా ఆరోగ్యాన్ని రక్షించాలి



**ప్రజాపక్షం/నర్సంపేట:** ప్లాస్టిక్ ప్లేట్స్, గ్లాస్, కవర్లను నియంత్రించి, ప్రజా ఆరో గ్యాన్ని రక్షించాలని ఏఎస్ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఎర్రబో యిన రాజశేఖర్, ప్రతిభ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గిరిగాని సుదర్శన్, స్వయం కృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్‌లు డిమాండ్ చేశారు. నర్సంపేట మున్సిపాల్ కమిషనరల్‌కు కాట భాస్కర్‌కు వినతిపత్రాన్ని అందిం చారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధించిన కారణంగా, నర్సంపేట పట్టణం లో ప్లాస్టిక్ ప్లేట్స్, గ్లాస్, కవర్లను నియంత్రించి, ప్రజా ఆరో గ్యాన్ని రక్షించాలన్నారు. నర్సంపేట పట్టణ ఫంక్షన్ హాల్స్, హోటల్స్ ,టిఫిన్ సెంటర్స్, టి సెంటర్స్ లలో ప్రజలుఎక్కువగా అతి పలుచటి ప్లాస్టిక్ ప్లేట్స్, గ్లాస్, కవర్స్ లను వాడుతూ, అనారోగ్య బారిన( క్యాన్సర్) పడుతున్నారని, ఇందులో భాగంగా మున్సిపల్ కమిష నర్ ఫంక్షన్ హాల్స్,టెంట్ హౌస్,హోటల్స్, టి సెంటర్స్ యజమానులని పిలిపించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వినియోగించకుండా వారికి అవగాహన కల్పించి, ప్రజా ఆరోగ్యాన్ని రక్షించే చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి కమిషనర్ స్పందించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన కొరకు తగిన కార్యాచరణ రూపొందించి, ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దుటకు అన్ని వర్గాల ప్రజల సహకా రంతో నియంత్రించేందుకు కృషి చేస్తామన్నారు. ఈకా ర్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల సభ్యులు వెంకట స్వామి, తంగెళ్ల రవికాంత్‌లు పాల్గొన్నారు

## కెఎస్ఆర్ పాఠశాలలో ఘనంగా సైన్స్ డే సంబరాలు

**ప్రజాపక్షం/నర్సంపేట:** నర్సంపేట పట్ట ణంలో ఉన్న ప్రముఖ పాఠశాలలో సివి రామన్ జన్మదిన పురస్కరించుకొని ఘనంగా సైన్స్ డే సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ మున్సిపల్ చైర్మన్ పెండెం శ్రీ లక్ష్మీ రామనంద్ విచ్చేసి విద్యార్థులు తయారుచేసిన రకరకాల నమూనాలను చూసి వాటి పనితీరును అడిగి తెలుసుకుని అభినం దించారు. అందులో ముఖ్యంగా అందులు ఉప యోగించే ఎలక్ట్రానిక్ పరికరం అమర్చిన చేతి కర్ర పనితీరును చూసి అది తయారు చేసిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.




తదనంతరం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వారు ప్రసంగిస్తూ సివిరామన్ సైన్స్‌లో చేసిన పరిశోధనల గొప్పతనం ఆవిష్కరణల గూర్చి వివరించారు. పాఠశాల చైర్మన్ నరహరి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సివి రామన్ జీవిత చరిత్రను తెలియజేస్తూ ఇలాంటి మహాను భావులను ఆదర్శంగా తీసుకొని సైన్స్‌లో కొత్త కొత్త ఆవి ష్కరణలు చేసి దేశానికి సేవ చేయాలని, విద్యార్థులకు ప్రేరణ కలిగించారు. తదనంతరం సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించి విద్యార్థులకు పాఠశాల చైర్మన్ నర రాజేందర్ రెడ్డి కరస్పాండెంట్ నరహరి స్వాతి రాజేం దర్ రెడ్డి,ప్రిన్సిపాల్ రాకేష్ చేతుల మీదుగా బహుమ తులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ జనరల్ ఫిజీషియన్ బండి సుమన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అభివృద్ధి చేసే లక్ష్యం నాది

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** గ్రామ ప్రజల సహాయ సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి చేసే నా లక్ష్యం అని, సర్పంచ్ ఎడ్ల లావణ్య రాజు, అన్నారు. శని వారం మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ కార్యా లయంలో, పలు అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఎడ్ల లావణ్య రాజు పాల్గొని మాట్లాడుతూ, గతంలో జరిగిన అభివృద్ధి కంటే, గ్రామం యొక్క సమస్యలపై ఎక్కువ దృష్టి పెట్టి, అభి వృద్ధి పథంలో మండల కేంద్రంలో ఉన్న మన గ్రామాన్ని, ముందంజలో వస్తానని ఆమె హామీ ఇచ్చారు. వచ్చే వేసవికాలంలో, గ్రామంలో నీతి ఎద్దడి లేకుండా, మిషన్ మిషన్ భగీరథ నీరును, ప్రతి ఇంటికి నీరు అందేలా, చర్యలు చేపడతానని ఆమె అన్నారు. మన గ్రామం అభివృద్ధి చెందాలంటే, తారతమ్ ఏం లేకుండా, ఇటువంటి రాజకీయాలు లేకుండా, మనం దరం కలిసికట్టుగా పనిచేసి, గ్రామాన్ని అభివృద్ధి చేసు కుందామని వారు కోరారు. ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్, గట్ట గల్ల పెద్ద రాజయ్య, కారోబార్ సురేష్ వార్డు సభ్యులు, కుంటి భీమయ్య, రజిత, ఆశ వర్కర్లు, ఏఎన్ఎం, అంగన్ వాడి టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది అటెండర్ ఎండి గౌస్ గ్రామ ప్రజలు, తదిత రులు పాల్గొన్నారు.

## శాస్త్ర సాంకేతికంగా అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** శాస్త్ర సాంకేతికంగా అభి వృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివ రావు అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల అనుసార ప్రకారము జిల్లా వైద్య ఆరో గ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు నర్సంపేట పట్టణంలోని మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్( బాలికల)లో స్ఫూర్తి కార్యక్రమం, సైన్స్ ఫెయిర్ ఎగ్జిబి షన్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ పాఠశాల విద్యార్థులు భారతదేశానికి భావి భారత పౌరులు కావున వారికి తెలువవలసిన కొన్ని మెళకువలు అందులో ప్రధానంగా శారీరక, మానసిక స్థితి, శాస్త్రీయ దృక్పథం, ఆర్థిక సమస్యలపై అవగా హన, ఆరోగ్యం, పౌష్టికాహారం అలవర్చుకున్నట్లయితే మంచి పౌరులుగా తయారవుతారన్నారు. విద్యార్థులు స్వీయ అవగాహన, నైపుణ్యాలు, తోటి వారిపై సాను



భూతి, సమస్యల పరిష్కార దిశగా నిర్ణయాలు తీసుకునే విధంగా ప్రవర్తించాలన్నారు. భావవ్యక్తీకరణ సరళంగా, సృజనాత్మకమైన ఆలోచనలు, తర్కబద్ధమైన ఆలోచనలు ఉండాలని తెలిపినారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని గౌరవంగా జరుపుకుంటున్న అందరికి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మాస్ మీడియా అధికారి అనిల్ కుమార్ , ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీపాల, ఉపాధ్యాయులు , సిసి నాగ రాజు , విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతి వార్షిక పరీక్షలను విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో రాయాలి

**ప్రజాపక్షం/నర్సంపేట:** మార్చి 14న జరగబోయే పదవ తరగతి వార్షి క పరీక్షలను విద్యార్థులు ఆత్మ విశ్వాసం తో రాయాలని నర్సం పేట మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం శనివారం నర్సం పేట జిల్లా పరిషత్ (బాలికల) ఉన్నత పాఠశాలలో స్ఫూర్తి కార్య క్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులకు పరీక్షల పై ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు. పరీక్షలనేవి చదువులో భాగమే తప్ప జీవితంలో కాదని, జీవితం అనేది ప్రకృతి ఇచ్చిన వరం కావున అలాంటి వరాన్ని పరీక్షలకు అపాదించి పాడు జేసుకోవడం ప్రకృతి ధర్మానికి వ్యతిరేకం మన్నారు. విద్యార్థులం దరు పరీక్షలనే భయాన్ని వీడి ప్రశాంత వదనంతో, ఆత్మ విశ్వాసం తో రాయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రధానోపాధ్యాయులు పొడెం కాంతారావు, ఉపాధ్యాయులు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## వాణి హై స్కూల్‌లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్ ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని వాణి హై స్కూల్ ప్రిన్సిపల్ భాస్కరుని సుమలత పృథ్వీరాజ్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శనివారం పాఠశాల ఆవర ణలో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులు సంద ర్శకులను మంత్రముగ్ధులను చేశాయి. రోబోలతోపాటు కృత్రిమ వాషింగ్ మిషన్, బయో గ్యాస్ ప్లాంట్ వంటి సుమారు 50 రకాల సైన్స్ ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ విజ్ఞానం అంటే కేవలం తరగతి గదికి పరిమితమ య్యేది కాదు అని ప్రశ్నించే స్వభావం, అన్వేషించే ప్రక్రియ అన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయురాళ్లు స్వాతి, మౌనిక, ఉపా ధ్యాయులు షారూక్, బాబు, వినయ్, శశికళ, సంధ్య, పర్వీన్, స్వప్న, శ్రీలత, శ్వేత, హైమావతి, శ్రీనివాస్‌లు పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.

## గాదె ఇన్నయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి హరీష్‌రావు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** తెలంగాణ ఉద్యమకారుడు గాదె ఇన్నయ్య కుటుంబాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్‌రావు పరామర్శించారు. ఇన్నయ్య తండ్రి సాల్మన్‌రెడ్డి మృతిచెందగా విషయం తెలుసుకుని మండలంలోని సాగరం గ్రామంలో వారి ఇంటికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి హరీష్‌రావు నివాళులు అర్పించారు. ఆయన వెంట స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య, మాజీ ఎమ్మెల్యేలు రమేష్, సుద ర్శన్‌రెడ్డి, వెంకన్న, శ్రీనివాస్, తదితరులున్నారు.

## ప్రైవేట్ హాస్పటల్స్ దాడులను అరికట్టాలి

**ప్రజాపక్షం/జనగామ:** ప్రైయివేట్ హాస్పటల్స్, వైద్యులు, వైద్య సిబ్బందిపై జరుగుతున్న దాడుల్ని అరికట్టాలని ఇండియల్ మెడికల్ అసోసియేషన్ జనగామ శాఖ డిమాండ్ చేసింది. ఐఎంఎ ఆధ్వ ర్యంలో శనివారం డిసిపి రాజమహేంద్రనాయక్‌కు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐఎంఎ జనగామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ జె బాలాజీ, డాక్టర్ శ్రీకాంత్, సీనియర్ డాక్టర్లు లక్ష్మి నారాయణ నాయక్, లవకుమార్‌రెడ్డిలు మాట్లాడారు. ఇటీవల హైదరాబాద్ బండ్లగూడ జాగీర్, రాజేంద్రనగర్‌లోని క్రేయాన్స్ హాస్ప టల్, ట్విన్ సిటిలోన బటర్‌ఫ్లై హాస్పటల్‌లో వైద్యులపై దాడులు చేసి బయాందోళనలు సృష్టించారన్నారు. ప్రజలకు నిరంతరం సేవలు చేస్తున్న డాక్టర్లు, హాస్పటల్స్‌పై దాడులుచ చేయడం సరియైంది కాదని, ఇలాంటి దాడులతో వైద్యులకు ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. అత్యవసర వైద్య సేవలపై ప్రభావం పడ డంతో పాటు వైద్యులు స్వేచ్ఛగా వైద్యం అందించే పరిస్థితి లేకుండా పోతుందన్నారు. దాడుల విషయంలో తెలంగాణ మెడికల్ సర్వీస్ పర్సనల్ అండ్ మెడికల్ సర్వీస్ ఇన్స్టిట్యూషన్ చట్టం ప్రకారం వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, దాడులకు పాల్పడిన నిందితు లపై చట్ట ప్రకారం 3 నుండి 7 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధిం చేలా కఠిన చర్యలు తీసుకోవాలనిఆ కోరారు. సమాజ హితం దృష్ట్యా వైద్యులకు భద్రత కల్పించాలని డిసిపి రాజమహేంద్రనాయక్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రంజిత్‌కుమార్, డాక్టర్ స్వప్న రాథోడ్, డాక్టర్ విష్ణుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు




**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హై స్కూల్ నందు భారతదేశ ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త సర్ సి. వి. రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ రోజు అయిన ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను జరుపుకుంటారు. అందులో భాగంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థిని ,విద్యార్థులచేత సైన్స్ ఫెయిర్ నిర్వహించింది. ఇది వరకు రాష్ట్రస్థాయిలో ఎంపికైన ఎగ్జిబిట్ తో సహ నూతన పోకడలు కలిగిన వివిధ రకాల సైన్స్ ఎగ్జిబిట్లు, సైన్స్ నాటికలు, సైన్స్ సంతలు, వివిధ రకాల నృత్య ప్రదర్శనలు నిర్వహించి ఆద్యంతం పాఠశాల ఆవరణలో సర్వాంగ సుందరంగా సైన్స్ విశిష్టతను తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ నేటి ప్రస్తుత పరిస్థితుల్లో మనిషికి, సైన్స్ కు అవినాభావ సంబంధం ఉందని ప్రతి విద్యార్థి శాస్త్ర సాంకేతిక విషయాలపట్ల సద్భావన కలిగి ఉండి సమాజానికి ఉపయోగపడే సమస్యల సాధనను సైన్స్ పరిజ్ఞానంతో ఆవిష్కరించి కొత్త ఒరవడిని సృష్టించి గొప్ప శాస్త్రవేత్తలు కావాలని భారత దేశ ఔన్నత్యాన్ని నలుమూలలా తెలియజేయాలని అందుకు పాఠశాల నుండే బీజం పడాలని, సైన్స్ పట్ల మక్కువ పెంచుకొని ఉన్నత విలువలు పెంపొందించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్ ప్రిన్సిపల్ మధుకర్, సీనియర్ సైన్స్ ఉపాధ్యాయులు చిర్ర యాదేష్, కావ్య, సంతోష్, శ్రీవిద్య మరియు ఇతర ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కేతుగ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా కాళేశ్వరాలయం మూసివేత

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ఆలయాన్ని కేతుగ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం ఉదయం 6:30 నుండి ఆలయ ద్వారాలు మూసివేయనున్నారు. మరుసటి రోజు బుధవారం ఉదయం తిరిగి ఆలయ సంప్రోక్షణ అనంతరం భక్తులకు స్వామి వారి దర్శనానికి ప్రవేశం కల్పించనున్నట్లు ఆలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి.

# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఉపాధ్యాయులు మధ్ధు మధు, జి శ్రీనివాస్, వసుధప్రియ, లీలా రాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు క్విజ్, రంగోలి, డ్రాయింగ్, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేసారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దైనందిన జీవితంలో సైన్స్ పాత్ర ఎనలేనిదని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఎదిగి దేశాభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌కి సన్మానం

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన సందర్భంగా జిల్లా కేంద్రం లోని 9 వార్డు లో వినాయక్ నగర కాలనీ అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ లను అట్లాగే 9వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన అప్పం కిషన్ సుమర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సామల లక్ష్మారెడ్డి, సాదు సదానంద, కసిగంటి భద్రయ్య, రత్నం రోషిరెడ్డి, రామ్ రెడ్డి, హరీష్, సుమన్, రాజు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉచిత నైపుణ్య శిక్షణ

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** డిజిటల్ ఎంప్లాయ్ మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగ, యువతీ యువకులకు వై ఎస్ కె ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వివిధ కోర్సులలో ఉచిత నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పరిశ్రమల శాఖ జీఎం సిద్ధార్థ ఒక ప్రకటన లో తెలిపారు. సాఫ్ట్ స్కిల్ కస్టమర్ రిలేషన్షిప్ మేనేజ్మెంట్, బిజినెస్ ప్రాసెస్ మేనేజ్మెంట్, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ మరియు ఇన్సూరెన్స్ వంటి అంశాలపై ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణ అనంతరం జాబ్ గ్యారంటీ ఉంటుందని స్పష్టం చేశారు. **కావలసిన ధృవపత్రాలు:** ఆధార్, పాన్ కార్డ్, విద్యార్హత సర్టిఫికెట్ జిరాక్స్, టాస్క్ కార్యాలయం, మొదటి అంతస్తు, ఐటి టవర్, కరీంనగర్ నందు మొదటి బాచ్ మార్చి 2 నుండి 22 వరకు జరుగనున్న ట్లు ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు క్యూ ఆర్ కోడ్ స్కాన్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు.

# రోబోటిక్స్ వైజ్ఞానిక ప్రదర్శనలో కాళేశ్వరం విద్యార్థుల ప్రతిభ




**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రోబోటిక్స్ వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటారు.జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని మిని శిల్పారామం హాలులో శనివారం సోహం అకాడమి హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ""రోబోటిక్స్ ఇన్ అకాడమిక్స్"పేరిట వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రోబోటిక్స్‌పై అవగాహన కల్పించి, ప్రాజెక్టుల రూపకల్పనలో శిక్షణ ఇచ్చి,ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రదర్శనలో పాల్గొనే అవకాశం కల్పించారు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న కాళేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థినులు మాదుగుల వరేణ్య సుమహిత, మహ్మద్ సనా స్పేస్ స్టేషన్‌ప్రాజెక్టును ప్రదర్శించారు. వీరికి పాఠశాల ఉపాధ్యాయుడు దొనికల రాజేందర్ మార్గదర్శకత్వం అందించారు. ఈ అవకాశాన్ని కల్పించిన సోహమ్ అకాడమీ హైదరాబాద్ వారికి, శిక్షణనిచ్చిన వాలంటీర్లకు,ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాసిరి అన్నపూర్ణ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

# గ్రీన్‌వుడ్‌లో ఆకట్టుకున్న సైన్స్‌పెయిర్



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రంలోని గ్రీన్‌వుడ్ పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన సైన్స్ పెయిర్ ఆకట్టుకుంది.ఈ సందర్భంగా విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు గ్రీన్‌వుడ్ పాఠశాల యాజమాన్యం చేసిన కృషి చూపరులను మంత్రముగ్దుల్ని చేసింది.జాతీయ సైన్స్ డేను పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులు తమ మేధస్సుతో రూపొందించి 110 ఆవిష్కరణలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రముఖ శాస్త్రవేత్త సర్ సివి రామన్ ఆవిశ్కరణ రామన్ ఎఫెక్ట్‌లను స్మరించుకోవడం ప్రధానమని అన్నారు.పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు అన్వేషణాత్మక ప్రాజెక్టులను రూపొందించడం అభినందనీయమని అన్నారు.విద్యార్థులకు విజ్ఞాన శాస్త్ర ప్రాముఖ్యతను తెలియజేయడం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని,విద్యార్థుల్లో దాగి ఉన్న అన్వేషణాత్మక అలోచనలకు సైన్స్ పెయిర్‌లు పదును పెడతాయని తద్వారా విద్యార్థులు భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగడానికి అవకాశాలు ఉంటాయని అన్నారు.అనంతరం ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులను అందజేసారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యయుడు చీరల శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్,వైస్ ప్రిన్సిపల్ రవి,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సైన్స్ డే వేడుకలు

**ప్రజాపక్షం/తొర్రూరు :** మండల కేంద్రంలోని అభ్యాస్ హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సి.వి.రామన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కేతిరెడ్డి సుమలత మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టిని సారించాలని సూచించారు. సమాజంలో వస్తున్న ఆధునిక, సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకునే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలన్నారు. భౌతికశాస్త్రవేత్త సి.వి.రామన్ జాతీయ సైన్స్‌డే సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు స్వయంగా తయారు చేసిన సైన్స్ పరికరాలను ప్రదర్శించి వాటి విధానం గురించి వివరించడం జరిగిందన్నారు. ఆధునిక ప్రపంచంలో శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం లేకుండా జీవితాన్ని ఊహించలేమన్నారు. విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు. విజ్ఞానశాస్త్ర ప్రాధాన్యతను వివరించే విధంగా విద్యార్థులు పలు ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన రాకెట్ నమూన, ట్రాఫిక్ సిగ్నల్స్, పలు సైన్స్ ప్రదర్శనలను ఏర్పాటు చేయగా వాటిని ప్రిన్సిపాల్ సుమలత పరిశీలించి అభినందించారు. విద్యార్థులు ప్రదర్శించిన రాకెట్ నమూనా, ఎలక్ట్రికల్ బెల్, ట్రాఫిక్ సిగ్నల్, తదితర ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ శివకుమార్, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయ బృందం యాకూబ్‌పాషా, సంధ్య, వెన్నెల, రజిత, అఖిల్, కృష్ణప్రసాద్, సంతోష్, అశోక్, చంటి, స్వప్న, మౌనిక, వెంకన్న, మహేందర్, కుమార్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్‌కు రాష్ట్రస్థాయి రోబోటిక్స్ ఇన్నోవేషన్ చాంపియన్ షిప్ అవార్డ్




**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** హైదరాబాద్‌లోని ఉప్పల్ మినీ శిల్పారామంలో సోహం అకాడమీ ఆధ్వర్యంలో శనివారం జరిగిన 5వ వార్షిక రోబోటిక్స్ ఎగ్జిబిషన్‌లో వెల్ది తెలంగాణ మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థినులు రాసమల్ల శాలిని, ఆరూరి సాక్షిత పాల్గొని రోబోటిక్స్‌లో మొత్తం ఏడు స్థాయిలలో ఇన్నోవేషన్ చాలెంజ్‌లో విజయం సాధించి రోబోటిక్ ఇన్నోవేషన్ చాంపియన్ అవార్డును కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్ విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్‌లో విద్యార్థులు మరిన్ని వైజ్ఞానిక విజయాలు సాధించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రోబోటిక్స్ ఇంచార్జి ఉపాధ్యాయులు సౌజన్య ప్రియ, పార్వతి, ఎస్మార్ట్ టీచర్ బాలరాజు, ఉపాధ్యాయులు జయశ్రీ, గణేష్, శ్రీధర్, రుద్రమదేవి, శ్రీను, రాజు, వసంత మాధురి, లలిత, శశికుమారి, సురేఖ, మాలతి, మోహన్‌రావు, రవి, పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను నిర్మూలించాలి

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** నర్మెట, తరిగొప్పుల మండలంలో బాల్య వివాహాలను నిర్మూలించాలనే లక్ష్యంతో బాల్య వివాహ విముక్త భారత్ ప్రచార రథం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ స్కోప్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా చేపట్టి మండలంలోని పలు గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మహిళా సాధికారత ప్రతినిధులు పవిత్ర, హేమలత, చైల్డ్ హెల్ప్‌లైన్ కేస్ వర్కర్ ప్రశాంత్, స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్ అశోక్‌లు బాల్య వివాహాలకు నో చెప్పుదాం-బాలల భవిష్యత్తును కాపాడుదాం అనే నినాదంతో ప్రజలలో చైతన్యం కలిగించారు.

# కేతుగ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా కాళేశ్వరాలయం మూసివేత

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ఆలయాన్ని కేతుగ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం ఉదయం 6:30 నుండి ఆలయ ద్వారాలు మూసివేయనున్నారు. మరుసటి రోజు బుధవారం ఉదయం తిరిగి ఆలయ సంప్రోక్షణ అనంతరం భక్తులకు స్వామి వారి దర్శనానికి ప్రవేశం కల్పించనున్నట్లు ఆలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి.

# మెట్ పల్లి నూతన సర్పంచ్‌కు సన్మానం

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** మహాదేవపూర్ మండలంలోని మెట్ పల్లి గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన వెన్నపురెడ్డి సంజీవ రెడ్డిని శనివారం రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు ఆజ్మీరా రాజు నాయక్, మహాదేవపూర్ మాజీ జడ్పీటీసి ప్రేమలత దంపతులు ఆయన నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సర్పంచ్ దంపతులకు శాలువాతో సన్మానించారు. క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా పేరున్న సంజీవ రెడ్డి ఎలాంటి పదవులు ఆశించకుండా పలు రాజకీయ పార్టీలకు సేవలు అందించిన ఆయన మెట్ పల్లి నూతన సర్పంచ్ గా ఎన్నిక కావడం పట్ల రాజునాయక్ దంపతులు అభినందించారు.

# వృథాగ పోతున్న శుద్ధి జలం

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం :** మండలంలోని గుర్రేవుల గ్రామంలో మెయిన్ రోడ్డు పై మిషన్ భగీరథ పైపులైను లీకేజీ వల్ల భగీరథ శుద్ధ జలం వృధాగా పోతుంది వాహన దారులు ఇబ్బంది పడుతున్నారు, సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకొని పైపులైన్ లీకేజీల మరమ్మత్తులు పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కల్యాణ మంటపానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:** మండలం బుట్టాయిగూడెం గ్రామంలో రామాలయంలో శనివారం నూతన కళ్యాణ మండప నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. మంత్రి సీతక్క చొరవతో కేటాయించిన రూ.5 లక్షల నిధులతో గ్రామ పంచాయతీ సర్పంచ్ జాడి రాంబాబు, ఆలయ కమిటీ చైర్మన్ మారగోని రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ అఫ్సర్ పాషా, తదితరులు టెంకాయ కొట్టి ముగ్గుపోసి పనులు ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన వాసవి క్లబ్ కో ఆర్డినేటర్



**ప్రజాపక్షం/కమలాపూర్ :** కమలాపూర్ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ దొడ్డ రమేష్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్‌బాబు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీని నుంచి కాంగ్రెస్‌కి మరింత బలం చేకూరుతుందని అన్నారు. రమేష్ తో పాటు మరికొంత మంది కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఝాన్సీ రాణి రవిందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలసాని రమేష్, ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్ల రమేష్, మౌటం కుమారస్వామి, పోడేటి బిక్షపతి, కంభంపాటి ప్రసాద్, చకిలం దయాకర్, పెరుమాండ్ల పరుశరాములు, పుల్ల శోభన్, గంధసిరి అనిల్, నూక కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/కమలాపూర్ :** కమలాపూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హుజురాబాద్ గడ్డపై టిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేయడం ఖాయమని అన్నారు. మతిభ్రమించి ఇమేజ్ కోసం అత్యుత్సాహంతో దేవతల సాక్షిగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అనే సామెతకు ఉదాహరణ కౌశిక్ రెడ్డియే అన్నారు. సిఎం అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి పై ఉన్న కేసులు అన్నింటిని సిఐడితో విచారణ చేయించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ లు, ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## మృతుడి కుటుంబానికి సహాయం

**ప్రజాపక్షం/కమలాపూర్ :** కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన షేక్ గోరి బి అనే వృద్ధురాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబానికి కమలాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ మాజీ ఎంపిటిసి మాట్ల వెంకటేశ్వర్లు 50 కిలోల బియ్యాన్ని అందించి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధితులతో పాటు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# షైన్ పాఠశాలలో అలరించిన సైన్స్ ఎక్స్ పో



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** సివి రామన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు హనుమకొండలోని రామ్ నగర్ షైన్ ఉన్నత పాఠశాలలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు అనేక రకాల సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. భౌతిక, రసాయనిక, జీవ,వృక్ష శాస్త్రాలకు సంబంధించి అనేక రకాల ప్రాజెక్టులను విద్యార్థులు తయారుచేసిన అనేక రకాల ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్ మాట్లాడుతూరాబోయే రోజుల్లో మొత్తం సైన్స్ తో ముడిపడి ఉంటాయని సైన్స్ లేకుండా ప్రపంచం ముందుకు సాగటం కష్టమని వివరించారు. అందుకు తగ్గట్టుగా నేటి విద్యార్థులు సైన్స్ ను ఒక సబ్జెక్టుగా కాకుండా విద్యార్థులు జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. సైన్స్ అనేది మంచికి వాడితే మెరుగైన ఫలితాలు ఇస్తుందని చెడుగా వాడితే అది మానవ మనుగడకే ప్రమాదం అని సూచించారు విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీ గొప్పగా వాడుకొని ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో షైన్ విద్యాసంస్థల డైరెక్టర్ మూగల రాజ్ కుమార్, షైన్ ఉన్నత పాఠశాల రాంనగర్ ప్రిన్సిపాల్ ప్రగతి రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం




**ప్రజాపక్షం/ములుగు :** జాతీయ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రం బండారు పల్లి గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిది గా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ,ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన కలిగివుండాలని,విద్య హక్కు చట్టం గురించి, బాల కార్మికుల చట్టం గురించి, ర్యాగింగ్ చట్టం గురించి,బాల్యవివాహ చట్టం గురించి,మోటార్ వెహికల్ చట్టం గురించి వివరించారు.అలాగే డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్ మాట్లాడుతూ ఏదైనా న్యాయ సహాయం కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 15100కి కాల్ చెయ్యొచ్చని, ఉచిత న్యాయం ఎలా పొందాలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, ప్రధానోపాధ్యాయులు బి. నర్సింహా మూర్తి, ఉపాధ్యాయురాలు టీ. అనితాబాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

# గోల్డెన్ ఓక్ లో సృజనాత్మకత ఆవిష్కరణల సంబరాలు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ కాపువాడలోని గోల్డెన్ ఓక్ స్కూల్ శనివారం॥ జాతీయ విజ్ఞాన దినోత్సవం 2026 సందర్భంగా విజ్ఞానోత్సవ్ ॥2026 సృజనాత్మకత, ఆవిష్కరణల సంబరాలు అనే విద్యా ప్రదర్శనను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం ఆసక్తి, అభ్యాసం, సృజనాత్మకతతో కళకళలాడింది.1వ తరగతి నుండి 8వ తరగతి వరకు ఉన్న విద్యార్థులు ఈ విద్యా ప్రదర్శనలో చురుకుగా పాల్గొని అన్ని విషయాలపై తమ ప్రాజెక్టులను ప్రదర్శించారు. అన్ని తరగతుల తల్లిదండ్రులు పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రతిభ, ఆత్మవిశ్వాసాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమం అంతరశాఖా అభ్యాసం, అనుభవాత్మక నేర్పు, ఆవిష్కరణాత్మక ఆలోచనలకు అద్భుత వేదికగా నిలిచింది.ప్రదర్శనలో ఆకర్షణీయ అంశాలలో పనిచేసే రోబోట్ నమూనా ద్వారా ఆటోమేషన్, కోడింగ్ ప్రాథమిక భావనలు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే గ్రీన్ హౌస్ ప్రభావం, లిపి, కాగితం చరిత్రను వివరిస్తున్న కథనం ప్రత్యేకంగా నిలిచాయి. మొఘల్ శిల్పకళపై రూపొందించిన ప్రదర్శన చారిత్రక కళాత్మకతను ప్రతిబింబించింది. మ్యాథ్స్ ఫన్ విభాగంలో సంఖ్యా ఆటలు, తార్కిక సవాళ్లు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. వివిధ రకాల పజిల్స్, విద్యా ఆటలు సందర్శకులకు ఆలోచనా శక్తి, సహకారాన్ని పెంపొందించే అనుభవాన్ని అందించాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల ఉత్సాహభరిత భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం విజయవంతమైంది.

# ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం



నడికూడ/ప్రజాపక్షం :నడికూడ మండలం ఎంపియుపిఎస్ పులిగిల్ల గ్రామ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం భారతీయ గొప్ప శాస్త్రవేత్త సి.వి.రామన్ నోబెల్ బహుమతి పొందిన తేదీని పురస్కరించుకుని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్యాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ విజ్ఞానం మన నిత్య జీవితంలో కీలకమైన పాత్ర పోషిస్తుందని, విద్యార్థుల్లో చిన్న వయస్సు నుంచే శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలని సూచించారు.సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ మాట్లాడుతూ,సైన్స్ అనేది కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా నిత్య జీవితంలో ప్రతి చిన్న విషయానికి సంబంధించినదని వివరించారు. చిన్న చిన్న ప్రయోగాల ద్వారా విజ్ఞానాన్ని సులభంగా అర్థం చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమా పద్మ,కవిత,ప్రదీప నిరోష రమేష్,అటెండర్ సూరమ్మ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ప్రయోగాలు,నమూనాలు, ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఎంపిక చేసిన అత్యుత్తమ ప్రదర్శనలకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు చురుకుగా పాల్గొని జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని విజయవంతంగా ముగించాగా సివి రామన్ వేషధారణతో ఐదో తరగతి చదువుతున్న హనుమంతు పలువురిని ఆకట్టుకున్నారు.

## జాతీయ సైన్స్ డేలో స్ఫూర్తినిచ్చిన చిన్నారుల ప్రదర్శనలు




**ప్రజాపక్షం/నడికూడ :** నడికూడ మండలం ముస్త్యాలపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఒకటవ తరగతి చిన్నారులతో రూపొందించిన ఎగ్జిబిట్స్‌ను విద్యార్థులే ధైర్యంగా వివరిస్తుండటం అతిథులను ఆశ్చర్యపరిచింది."నో ప్లాస్టిక్"ఎగ్జిబిట్ ద్వారా గ్రామాన్ని ప్లాస్టిక్ కవర్లు వాడని గ్రామంగా మార్చాలని ఇచ్చిన పిలుపు అందరినీ ఆలోచింపజేయగా అలాగే "పర్యావరణాన్ని నాశనం చేసే జీవిని చూడాలనుకుంటున్నారా?" అనే సందేశంతో ఏర్పాటు చేసిన మిర్రర్ ఎగ్జిబిట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి పర్యావరణ పరిరక్షణపై స్పష్టమైన అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ మేకమల్ల వెంకటేష్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, యువత, తల్లిదండ్రులు కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి శాస్త్రీయ కార్యక్రమాలు గ్రామ అభివృద్ధికి దోహదం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణలో ఉపాధ్యాయులు పావని,సత్యపాల్ విశేషంగా కృషి చేయగా, శ్రీ కందుకూరి శ్రీనివాస్ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పర్యావరణ బాధ్యత,సామాజిక చైతన్యం పెంపొందించాలనే ఉద్దేశంతో ఇచ్చిన సందేశం అందరికీ స్ఫూర్తినిచ్చింది.ఈ వేడుకలు చిన్నారుల్లో జిజ్ఞాసను, గ్రామంలో శాస్త్రీయ ఆలోచనను, సమాజంలో బాధ్యతాయుతమైన మార్పును ప్రేరేపించిన స్ఫూర్తిదాయక కార్యక్రమంగా నిలిచాయి.

## బుగులు వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎంపి



**ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్ :** చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎంపీకి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణోత్సవ కార్యక్రమాలను తిలకిస్తూ భక్తులతో కలిసి భక్తిసేవలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. చిల్పూర్ గుట్ట ఆలయం ప్రాంత ప్రజలకే కాకుండా పరిసర జిల్లాల భక్తులకు కూడా ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ లక్ష్మీ ప్రసన్న, దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్త మండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, అర్చకులు ఆలయ సిబ్బంది, అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్పీ బోనాల కిషన్‌కు కెయు డాక్టరేట్

**ప్రజాపక్షం/కెయు క్యాంపస్ :** కాకతీయ విశ్వవిద్యాలయ న్యాయ శాస్త్ర విభాగ పరిశోధక విద్యార్థి బోనాల కిషన్ కు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ బోనాల కిషన్ "క్రిమినల్ జస్టిస్ సిస్టం ఇన్ ఇండియా – ఎ స్టడీ విత్ రిఫరెన్స్ టూ లా అండ్ స్ట్రాటజీస్ ఫర్ ది ప్రొ టెక్షన్ అఫ్ విట్నెస్" అనే అంశం పై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య వై.పద్మజ రాణి పర్యవేక్షణ లో పూర్తీ చేసారు. హనుమకొండ కు చెందినా డాక్టర్ బోనాల కిషన్ ప్రస్తుతం అడిషనల్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ హోదాలో, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ గా టీజీఎన్పీడీసీఎల్, హనుమకొండలో పని చేస్తున్నారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ బోనాల కిషన్ ను అబినందించారు.

# నిబద్ధత సంస్కారవంతమైన రచనే గేయం

**సినీగేయ రచయిత మౌనశ్రీమల్లిక్**

గేయపరిమళాలు పుస్తకావిష్కరణ

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** నిబద్ధత క్రమశిక్షణ సంస్కారవంతమైన భాషతో చేసే రచనే గేయమని, సాహిత్య ప్రక్రియలలో పాట చాలా గొప్పదని ప్రముఖ సినీగేయ రచయిత మౌనశ్రీమల్లిక్ అన్నారు. శనివారం వరంగల్ హంటర్‌రోడ్‌లోని సురవరం ప్రతాపరెడ్డి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, జానపద గిరిజన విజ్ఞానపీఠంలో తెలుగు సినిమా గేయరచన సదస్సు, పీఠం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నోముల రాజు సంపాదకత్వంలో వెలవరించిన సినీగేయ వ్యాస సంకలనం గేయపరిమళాలు పుస్తకావిష్కరణ ఘనంగా జరిగింది. ఈ మేరకు జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా సినీగేయ రచయిత మౌనశ్రీమల్లిక్, విశిష్ట అతిథులుగా కాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంతాచార్యులు పంతంగి వెంకటేశ్వర్లు, ప్రముఖ గేయరచయిత, జానపద గాయకులు పత్తిపాక సురేందర్, కవి, రచయిత, విశ్రాంత ఉపాధ్యాయుడు గోవిందం లక్ష్మి నర్సయ్య పాల్గొని ప్రసంగించారు. మౌనశ్రీమల్లిక్ మాట్లాడుతూ పాట ఒక చైతన్య కెరటమని, ఒక్కపాట కోట్లాది మందిని సమూహంగా చేయగలదని, కోట్లాది సమూహాలను ఒక్క పిడికిలిగా చేయగలదని పేర్కొన్నారు. విద్యార్థుల దృష్టి పాటల వైపు మరల్చిన పుస్తక సంపాదకుడు నా ఆత్మీయ సోదరుడు డాక్టర్ నోముల రాజును అభినందిస్తున్నానని అన్నారు. . పీఠం ఆధ్వర్యంలో జానపద, గిరిజనుల పాటలను సేకరించి భద్రపరచడం జరిగిందని, పాటల పుస్తకాన్ని కూడా వెలువరించడం జరిగిందని గుర్తుచేశారు. విశ్రాంత ఉపాధ్యాయుడు గోవిందం లక్ష్మి నర్సయ్య మాట్లాడుతూ పూర్వం పాటల కోసమే సినిమాలు చూసేదని, మంచి పాట ఉంటే నలభైసార్లు సినిమా చూసినవారు ఉన్నారని, పాటలలో కష్టసుఖాలు, సమాజంలోని లోటుపాట్లు, జీవనస్థితిగతులను కూడా



జోడించి వివరించడం హర్షించదగిన విషయమని అన్నారు. అనంతరం నోముల రాజు అతిథులను సన్మానించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ఆమేర్ అలీఖాన్, పీఠం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీమంతుల దామోదర్, డాక్టర్ బాసాని సురేష్, డాక్టర్ చూరేపల్లి రవికుమార్, అబ్బు గోపాల్‌రెడ్డి, డాక్టర్ సునీత, టెక్నికల్ అసిస్టెంట్ డాక్టర్ గంపా సతీష్, బుక్బేరర్ సిద్దోజు సునంద, సిబ్బంది ఆంజనేయులు, ఆశోక్, సులోచన, కస్తూరిబాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల వేతనాలపై మాట్లాడటం సరికాదు

**ప్రజాపక్షం/తొర్రూరు :** తెలంగాణ విద్యా కమిషన్ రిపోర్టులో ఉపాధ్యాయులకు అధిక వేతనాలు ఉన్నాయని పేర్కొనడం సరికాదని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ధరావత్ కిషన్‌నాయక్, బోడ రమేశ్ అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ తెలంగాణ విద్యా కమిషన్ రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి తెలంగాణలోని విద్యా వ్యవస్థను పరిశీలించి నేటి పరిస్థితులకు అనుగుణంగా తెలంగాణ విద్యా వ్యవస్థలో తీసుకురావాల్సిన మార్పులను సూచించాలంటే కమిషన్ మాత్రం ఉపాధ్యాయుల వేతనాలు ఎక్కువగా ఉన్నాయని వాటిని కుదించి విద్యా వ్యవస్థకి నిధులు మళ్లించాలనే విధంగా వేతనాలపై మాట్లాడటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. వెంటనే విద్యా కమిషన్ రిపోర్టులో నుంచి ఈ విషయాన్ని వెంటనే తొలగించాలన్నారు.

## చేసిన సేవలే గుర్తుంటాయ్

**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** ఏ ఉద్యోగి అయినా వారు అందించిన సేవలను గుర్తుంచుకుంటారని, మండల విద్యాధికారి రఘునందన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తమ్మడపల్లి జి ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న అంచూరి సురేష్ ఉద్యోగ విరమణ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం సీతారామయ్య అధ్యక్షతన జరిగిన విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఈవో పాల్గొని మాట్లాడుతూ సురేష్ చేసిన సేవలను విద్యార్థులు ఎల్లకాలం గుర్తుచుకుంటారన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయితీ సిబ్బంది, ఉద్యోగ సంఘాలు సురేష్‌ను మెమెంటో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ విద్యాధికారి బత్తిని రాజేందర్, కూనూర్ హెచ్‌ఎం ఫర్వాజ్, తిడుగు సర్పంచ్ సోమయ్య, డీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి వేణు, ఆంజనేయులు, వేణుగోపాల్, గిరిబాబు, వెంకటచారి, నాగేందర్, యాదవరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పాలడుగు వెంకటకృష్ణ

**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** మండల కేంద్రంలోని సోమల గడ్డ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త బద్దుల నాగేష్ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ వారి స్వగృహానికి చేరుకొని మృతుడు నాగేష్ గారి భౌతికాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాగమని భీమయ్య జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్ బీసీ సెల్ నాయకులు జంపాల చంద్రశేఖర్ మాజీ సర్పంచ్ మంగ నరసింహ నరిగే సమ్మయ్య మద్దసాని పాణి ఏదుల రవీందర్ మహేష్ యాదవ్ ఆకుల వేణు కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**ప్రజాపక్షం/వేలేరు :** విద్యను వ్యాపారంగా మలుచుకొని కోట్లాది రూపాయలు దండుకొనే ప్రైవేట్ విద్యా సంస్థలలో నాణ్యమైన విద్య ఉండదని,అన్నిరకాల అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలోనే ఉంటారని హనుమకొండ జిల్లా వేలేరు గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి అన్నారు .శనివారం వేలేరు మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు జరుగగా వేలేరు మండలకేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్నిరకాల అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని ఈపాఠశాలల్లోనే నాణ్యమైన విద్య దొరుకుతుందని అన్నారు.నేడు జాతీయ స్థాయి సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన మాడ్ల్స్‌లలో రక్తనమూనాలు సేకరించి రక్త నమూనాలను తెలియజేయడం పలువురిని సంభ్రమాశ్చర్యలకు గురిచేసిందని గ్రామస్తులు సైతం కొనియాడారుఅలాగే నేడు సమాజంలో జరుగుతున్న మూడనమ్మకాలతో ఎంతో మంది తమవిలువైన ప్రాణాలను కోల్పోతున్న క్రమంలో నిప్పులపై నడక,మసలుతున్న నూనె నుండి తినుబండారాలను తీయించడం వెనుక ఉన్న రహస్యాలను వివరించడం పలువురిని మంత్ర ముగ్ధులను చేయడం ఆశ్చర్యం కల్గించింది అన్నారు రాబోయే విద్యా సంవత్సరంలో మీమీపిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పిస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడానికి కృషి చేస్తామని అన్నారు,మన ప్రభుత్వ పాఠశాలలో ఎంతో మంది మేధావులు అక్షరాస్యులుగా వెలుగొంది అత్యున్నత పదవులను అలంకరించిన వారిలో భారతదేశ ప్రధాని పివి నరసింహారావుగారే కాకుండా ఎంతో మంది ఉన్నత స్థానాలను అలంకరించారని పాఠశాల అభివృద్ధికి స్థానిక ఎంఎల్‌ఏ కడియం శ్రీహరి,ఎంపి కడియం కావ్యల సహాయసహకారాలతో మరింత అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు..కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బిల్ల యాదగిరి,ఉపసర్పంచ్ కోడూరి శ్రీకర్,మండవిద్యాశాఖఅధికారి మొగిళి చెర్ల చంద్రమౌళి, ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, లీలాభాయి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బైరి రాణి,విశ్రాంత ఉపాధ్యాయుడు రాజన్న, సబర్బతీ పాఠశాల హెడ్‌మాస్టర్ గొట్టిముక్కుల సురేష్, వివిధ పాఠశాలల పాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే ధ్యేయం

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** మహాదేవపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని 7 వార్డులో సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పురోగతి,పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి మురికి వాడలలో పరిశుభ్రతను స్వయంగా జేసీబితో డ్రైనేజీలలోని చెత్తను తీసివేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని రానున్న రోజుల్లో గ్రామంలో సిసి రోడ్లు, ఇతర పనులను మంజూరు చేయించడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుంగల శ్రీజ,వార్డు సభ్యులు గద్దం స్వామి, చీర్లవంచ చంద్రశేఖర్, అస్రార్ ఖురేషి, మహ్మద్ బిన్ అలి, నయ్యూమొద్దీన్, నల్లబూగ సమ్మయ్య,గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## రిపోర్టర్ కూతురిని పరామర్శ భూక్య జంపన్న

**ప్రజాపక్షం/ములుగు :** రక్షిత హాస్పిటల్ లో శనివారం ప్రజాపక్షం ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆలుగొండ రమేష్ చిన్న కూతురు జోష్ణను పరామర్శించిన బిఆర్ ఎస్ ములుగు నియోజకవర్గ నాయకుడు భూక్య జంపన్న వారు మాట్లాడుతూ బీటెక్ థర్డ్ ఇయర్ సివిల్ ఇంజనీర్ చదువుతున్న జోష్ణ మూడు సంవత్సరాలగా హాస్టల్లో ఉంటూ యూనివర్సిటీ కాలేజీలో చదువుతా ఉంటుంది ఆమె హాస్టల్లో ఉండటం వల్ల ఫుడ్ కడప వేడి గడ్డలు కాడ వల్ల ఇలా ఆపరేషన్ జరగడం బాధాకరమని ఆయన అన్నారు వెంటనే విద్యార్థిని కోల్కొని తిరిగి కాలేజీకి పోవాలని కోరుకుంటున్నాను.

## మోడల్ స్కూల్ చల్వాయిలో సైన్స్ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ మోడల్ స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఇందులో భాగగా ఉపాధ్యాయులు పిల్లందరితో కలిసి సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా సైన్స్ దినోత్సవాన్ని జరుపుకున్నారు ఈ రోజు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సైన్స్ రంగోలి పిల్లలు తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిట్లు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు విద్యార్థులకు సైన్స్ క్విజ్ కాంపిటీషన్ కూడా నిర్వహించడం జరిగింది ఇందులో బహుమతి గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు పిల్లలు తయారు చేసిన ఎగ్జిబిట్లను వీక్షించుటకు దగ్గరలో ఉన్న ప్రైమరీ స్కూల్ విద్యార్థులందరూ వచ్చి సైన్స్ పట్ల అవగాహన పెంచుకున్నారని ప్రైమరీ హెడ్మాస్టర్ విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## మార్కేండేయ ఆలయ ధ్వజ స్థంభ ప్రతిష్ట కార్యక్రమం



**ప్రజాపక్షం/సిద్దిపేట :** సిద్దిపేట మార్కండేయ దేవాలయంలో ఆలయ ధ్వజ స్థంభ ప్రతిష్ట కార్యక్రమం మాదవనంద సరస్వతి స్వామి కరకమలములచే వైభవంగా నిర్వహించారు. ఆలయంలో యంత్ర ప్రతిష్ట, ధ్వజ ప్రతిష్టా, కళాన్యాసం, న్యాస హవనము, ప్రాణ ప్రతిష్ట. ప్రాణ ప్రతిష్ట బలిప్రదానం, పూర్ణాహుతి, అభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ధ్వజ ప్రతిష్ట మహోత్సవంకు సహకరించిన కెవిఆర్ ఫౌండేషన్ చైర్మన్ వంశీధర్ రావు, బిఆర్‌వీర్ ఫౌండేషన్ చైర్మన్ వంగ రాజేశ్వర్‌రెడ్డి. అధ్యక్షులు కాముని రాజేశం, ఉపాధ్యక్షులు పెద్ది అశోక్, ఇప్పకాయల శ్రీహరి,సిరిగారి బాలరాజు, ఆడేపు నాగరాజు. పెద్ది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ ఆశయాలు అందరికి ఆదర్శణీయం

**ప్రజాపక్షం /జనగామ :** సంత్ సేవాలాల్ ఆశయాలు అందరికి ఆదర్శనీయమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి అన్నారు. సంత్ సేవాలాల్ 287 జయంతి వేడుకలు శనివారం జనగామలో ఘనంగా జరిగాయి. బోగ్ బండారు కార్యక్రమంలో భాగంగా చౌరస్తా నుండి ర్యాలీ నిర్వయించి జుబ్లీ గార్డెన్‌లో జయంతి వేడుకలు నిర్వయించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా సంత్ సేవాలాల్ మార్గంలో నడవాలన్నారు. బంజారాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఉత్సవ కమిటి గౌరవ అధ్యక్షులు టిపిసిసి సభ్యులు డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్ మాట్లాడుతూ 287 సంవత్సరాల క్రితం ఎలాంటి చదులు, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేని సమయంలో సంత్ సేవాలాల్ సంచార జాతులుగా జీవించన బంజారాలు స్థిర నివాసం ఏర్పరచుకొని శాఖాహారం అలవాటు చేసుకొని మద్యపానానిక దూరంగా ఉంచి వ్యవసాయాన్ని ఆధారంగా జీవించే విధంగా చేశారన్నారు. జాతి ఐక్యతకు ఎంతో కృషి చేశారని, అదే స్పూర్తిలో తెలంగాణ ఉద్యమంలో కూడా బంజారాలు ముందు వరుసలో ఉన్నారన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ కదకంచి బాలమణి మాట్లాడుతూ నేటికి బంజారాలు ఎంతో ఐక్యంగా ఉన్నారని, వ్యవసాయమే ప్రధాన జీవనాదారంగా జీవనం సాగిస్తున్నారన్నారు. . ఈ కార్యక్రమంలో ఆర్ డిఓ గోపిరాం, ఆజ్మీరా స్వామినాయక్, గాంధీ నాయక్, మూడ్ లక్ష్మన్‌నాయక్, సంపత్‌నాయక్, భిక్షపతి నాయక్, సుమన్‌నాయక్, వాంకుడోతు అనిత, కొర్ర రాజేంద్రనాయక్, భూక్య జుమ్లాల్ నాయక్, భూక్య జయరాంనాయక్, కోటి, ధరావత్ రాజు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ కదకంచి బాలమణి దంపతులకు సన్మానం చేశారు.

# ఇంచార్జ్ కమిషనర్‌గా గణేష్ రెడ్డి



**ప్రజాపక్షం/రామాయంపేట :** అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రామాయంపేట మున్సిపల్ కమిషనర్ దేవేందర్ స్థానంలో తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్‌రెడ్డిని ఇంచార్జ్‌గా నియమించారు. ఈమేరకు శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో మేనేజర్ రఘువరన్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాల తనిఖీ



**ప్రజాపక్షం మెదక్ :** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఇతర పరీక్షా కేంద్రాలను మెదక ఆర్‌డిఒ రమాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా హాళ్లలో ఏర్పాటు చేసిన సిసిటీవీ కెమెరాల పనితీరును, పరీక్షల నిర్వహణ విధానాన్ని నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సదుపాయం, మెడికల్ కిట్‌తో ఎఎన్‌ఎంలు అందుబాటులో ఉండాలన్నారు. అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షలు పూర్తైన వెంటనే ఆన్సర్ షీట్లను తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు సురక్షితంగా తరలిచాలని సూచించారు. ఎలాంటి కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకతతో, పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆర్‌డిఓ స్పష్టం చేశారు.

# చిన్నగొట్టిముక్లలో సైన్స్ దినోత్సవం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టులను తయారుచేసి ప్రదర్శించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఇఒ బుచ్యానాయక్ విద్యార్థుల సైన్స్ ప్రాజెక్టులను పరిశీలించారు. దీంతో విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభ వెలికి రావడం జరుగుతుందని అన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు రాజేందర్‌రెడ్డి, సంధ్యారాణి, ఉపాధ్యాయులు ఇందుమతి, శ్రీనివాస్ రావు, సుబ్బారావు, సత్యనారాయణ, నారాయణగౌడ్ తదితరులు ఉన్నారు.

# నాచగిరిలో భక్తులకు సకల వసతులు కల్పించాలి

## రాష్ట్ర మంత్రి కొండా సురేఖ



**ప్రజాపక్షం/గజ్వేల్ :** నాచగిరి శ్రీలక్ష్మి నృసింహ క్షేత్ర నవాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తులకు సకల వసతులు కల్పించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. శనివారం ఆలయ కమిటీ అధ్యక్షులు రవీందర్ గుప్త, కార్యనిర్వహణాధికారి రంగాచారి నేతృత్వంలో మంత్రికి నాచగిరి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా వేద పండితులు వేద ఆశీర్వచనాల మధ్య స్వామివారి ప్రసాదాలు, జ్ఞాపిక అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. తెలంగాణ జిల్లాల్లో ప్రముఖ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న నాచగిరి ఆలయ అభివృద్ధికి తన పూర్తి సహకారం ఉంటుందని, అలాగే ఉత్సవాల్లో తాను భాగస్వామిని కానున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కృష్ణమాచారి, గోపాల కృష్ణ శర్మ, పాలక మండలి సభ్యులు నాగరాజు గుప్త, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా నెల రోజులు పోలీసు యాక్ట్

## ఎస్‌పి పరితోష్ ఫంకజ్

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లావ్యాప్తంగా నెల రోజుల పాటు 30,30(ఎ) పోలీసు యాక్ట్ అమలులో ఉన్నట్లు జిల్లా ఎస్‌పి పరితోష్ ఫంకజ్ తెలిపారు. శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మార్చి 1 తేది నుండి 31 వరకు నెల రోజుల పాటు 30,30(ఎ) వరకు పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్‌పి తెలిపారు. సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగులు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఎస్‌పి స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రజాధనాన్ని నష్టం కలిగించే ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు చేపట్టకూడదని హెచ్చరించారు. ఇట్టి విషయంలో జిల్లా ప్రజలు , ప్రజాప్రతినిధులు ,వివిధ సంఘా నాయకులు పోలీసు వారికి సహకరించవలసిందిగా, అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్‌పి పరితోష ఫంకజ్ తెలిపారు.

# కలెక్టర్ రాహుల్ రాజ్‌కు ఘనంగా వీడ్కోలు



**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ జిల్లా నూతన కలెక్టర్ గా ప్రతిమా సింగ్‌ను నియమిస్తూ గత మూడు రోజుల క్రితం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇక్కడ జిల్లా కలెక్టర్ గా పనిచేసిన రాహుల్ రాజ్ కు జిల్లాలోని ఉద్యోగులు, ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. పూల మాలలు, శాలువాలు వివిధ జ్ఞాపకాలతో కలెక్టర్ తో పనిచేసిన కాలాన్ని గుర్తు చేసుకున్నారు. జిల్లా కలెక్టర్ విద్య, వైద్యంలో జిల్లాలో సమూల మార్పులు తీసుకొచ్చారని పలువురు జిల్లా అధికారులు పునరుద్ఘాటించారు. విద్య, వైద్యం ప్రధాన ఏజెండాగా కలెక్టర్ రెండు సంవత్సరాల కాలం బిజీ బిజీగా గబిచిపోయిందని పలువురు తెలిపారు. ప్రజలకు ఉద్యోగులకు పలు సలహాలు సూచనలు ఇస్తూ మార్గదర్శకులుగా పని చేశారన్నారు. ఏ చిన్న సమస్యనైనా అలవోకగా పరిష్కరించి పలువురి మన్ననలు పొందాడని జిల్లా అధికారులు కొనియాడారు. పూర్వపు కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ ప్రజలతో తనకు విడదీయరాని బంధం ఏర్పడిందని, జిల్లా నుండి వెళ్లడం బాధాకరమైన హృదయంతో వెళ్తున్నట్లు తెలిపారు. తనకు సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు, పత్రికా, మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. రాహుల్ రాజ్, ఆయన కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా పూలతో అలంకరించిన వాహనంలో పూలు చల్లుతూ కలెక్టర్ కార్యాలయం నుంచి మెయిన్ గేటు వరకు తీసుకెళ్లి జిలా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేస్తూ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ఉద్యోగులు, జిల్లా అధికార యంత్రాంగం అంతా పాల్గొన్నారు.

# తహసీల్దార్ ఆధ్వర్యంలో దళితులతో ఆలయ ప్రవేశం



**ప్రజాపక్షం/ హత్నూర :** నస్తీపూర్ గ్రామంలోని శనివారం సర్పంచ్ సాయిలు అధ్యక్షతన అంగన్వాడీ కేంద్రంలో జరిగిన పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలకు హత్నూర తహసీల్దార్ పర్వీన్ షేక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గుడిలోకి దళితులను రానివ్వరని ఒక యువకుడు అనగానే వెంటనే తహసీల్దార్ అందరినీ ఆలయ ప్రవేశం చేయించి దళితుల పేరు మీద మాణిక్ శర్మ పంతులు చేత అర్చన చేయించి కొబ్బరి కాయలు కొట్టించారు. ఈ సందర్భంగా హత్నూర తహసీల్దార్ పర్వీన్ మాట్లాడుతూ కుల వివక్ష, లేకుండా అందరూ సామర్థ్యంగా అందరూ కలిసి మెలిసి ఉండాలన్నారు. గ్రామంలో బాల్యవివాహాలు చేయరాదని, 18 సంవత్సరాలు నిండిన తరువాతనే ఆడపిల్లలకు వివాహాలు జరపాలని సూచించారు. గ్రామంలో మహిళా సంఘం చేసే ఆడపిల్ల పుడితే ఊరంతా పండగ , మద్యపానాన్ని నిషేదం చేయడం ,వయోజన విద్య కార్యక్రమాలు చేయడాన్ని అభినందించారు. గ్రామంలో కల్తీ కల్లు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మూఢనమ్మకాలపై జన విజ్ఞాన వేదిక ద్వారా అవగాహన సదస్సు పట్టిస్తాను అని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రమీల సాయిలు, ఉప సర్పంచ్ మహేందర్ వార్డు సభ్యులు శంకర్, ఎల్లమ్మ, దశరథ్, మౌనిక, మమత, కళ్యాణ్,రాజ్, రేణ, ఆర్‌ఊ జిపిఓ రక్షణ శాఖ రమేష్, విడిసి చైర్మన్ మహిపాల్‌రెడ్డి పీల్డ్ అసిస్టెంట్లు సాయిలు, విఓఏ ప్రవీణ్ ,అంగన్ వాడి టీచర్ విజయ ఆశా కార్యకర్త నాగమణి మాణిక్య రెడ్డి, మధుసూదన్,శంకర్,ప్రజలు,యువత,మహిలలుపాల్గొన్నారు.

# ఘనంగా సైన్స్ దినోత్సవం

**ప్రజాపక్షం/పాపన్నపేట :** విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించడానికి వివిధ రకాల నమూనాలతో ప్రదర్శనలు నిర్వహించామని శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా అన్నారు. శనివారం పాపన్నపేటలోని శ్రీవిద్య పాఠశాలలో ఘనంగా జాతీయ దినోత్సవం జరుపుకున్నారు. భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ ఎఫక్ట్ ఆవిష్కరణను ప్రకటించిన జ్ఞాపకార్థంగా సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. విద్యార్థులు వివిధ నమూనాలు తయారు చేసి వాటి ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నితలాక్ష్మప్ప, సుమన్, ఉపాధ్యాయులు దుర్గ, షీలా, విలాస్, అనురాధ, పల్లవి, అపూర్వ, ఇందిరా, వనజ, సుజాత, రేణుక, కృష్ణవేణి, స్రవంతి, నిర్మల, గౌతమి, సునీత, ప్రియాంక, విజయ, జ్యోతి రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం



**ప్రజాపక్షం/నిజంపేట్ :** రాంపూర్ గ్రామంలో శనివారం రోజున పౌరహక్కుల దినోత్సవంను నిర్వహించడం జరిగిందని స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్ఐ రాజేష్, హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్, హాజరైనారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పౌర హక్కుల గురించి, ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ, మూఢ నమ్మకాలు, దేవదాసి వ్యవస్థ, బాణామతి లాంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఇలాంటి వాటిని ప్రోత్సహించే వారి పేర్లను అధికారులకు తెలయజేయాలని సూచించారు. అలాగే రోడ్డు భద్రత మరియు ప్రమాదాల నివారణపై గ్రామస్థులకు ఎస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొన్నబోయిన ప్రవీణ్, ఉప సర్పంచ్ అనిల్, హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్, ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, వార్డు మెంబెర్స్ సయ్యద్, రాములు, గ్రామస్థులు గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను.. అవమానించడం హేయనీయం

**ప్రజాపక్షం/పాపన్నపేట :** తెలంగాణ విద్యా కమిషన్ ఉపాధ్యాయుల ఆత్మ గౌరవానికి భంగం కలిగే విధంగా మాట్లాడటం దురదృష్టకరమని తపస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా కోశాధికారి మంగ నర్సింలు అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వ ఉద్యోగులందరూ జీతాలు తీసుకుంటున్నప్పటికీ కేవలం ఉపాధ్యాయుల జీతాల గురించి నివేదికల పొందుపరిచి, ప్రజలను తప్పుదోవ పట్టించడం దుర్మార్గమైన చర్య అన్నారు. విద్యా కమిషన్ చైర్మన్ ముఖ్యమంత్రికి సమర్పించిన నివేదికలో ఉపాధ్యాయుల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉందన్నారు. ఈ కమిషన్ లో ఉన్న ఏ వ్యక్తి కూడా విద్యారంగానికి సంబంధించిన వారు కాదన్నారు. ఉపాధ్యాయులు చేస్తున్న సేవలకు తగిన వేతనాలు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. కమిషన్ ఆలోచనలు.బడుల మూసివేతకు అనుకూలంగా ఉన్నాయన్నారు. ఈ చర్యల వల్ల బడుగు బలహీన వర్గాలకు విద్య దూరమయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు.

# పటాన్ చెరులో రోడ్డుప్రమాదం

**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో శనివారం మద్యాహ్నం భారీ రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రుద్రారం వద్ద ముంబై జాతీయ రహదారి పై ప్రయాణికులతోవెళ్తున్న మూడు బస్సులు ఒకదానికొక్కటి బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంతో హైవేపై ఒక్కసారిగా కలకలం రేగింది. రుద్రారం బస్టాప్ వద్ద ఒక బస్సు ప్రయాణికులను ఎక్కించుకుంటున్న క్రమంలో వెనుక నుంచి వస్తున్న మరో ఆర్టీసీ బస్సు దాని వెనుక ఉన్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు నియంత్రణ కోల్పోయి ఒకదానికొకటి బలంగా ఢీకొన్నాయి. ఈ క్రమంలో రెండు బస్సులు ,ఒక ప్రైవేట్ బస్సు దెబ్బతిన్నాయి. బస్సులు బలంగా ఢీకొనడంతో లోపల ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా కిందపడిపోయారు. పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాయపడినవారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఉచిత హెల్మెట్‌ల పంపిణీ

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** అల్లాదుర్గం మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో గల రాంపూర్ ఎక్స్ రోడ్ వద్ద శనివారం క్యూబ్ హైవే సహకారంతో సిఐ రేణుక రెడ్డి లైసెన్సు కలిగి ఉన్న వాహనదారులకు ఉచిత హెల్మెట్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని ప్రతి ఒక్క వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం ఎస్ఐ శంకర్, పెద్ద శంకరంపేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి, నేషనల్ హైవే అథారిటీ సిబ్బంది ప్రభాకర్ రెడ్డి, మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అరకొర సిపిఎస్ పెన్షన్‌తో బతుకు భారం



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** అరకొర సిపిఎస్ పెన్షన్‌తో రిటైర్మెంట్ తర్వాత బ్రతుకు భారంగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కూరాకుల శ్రీనివాస్ అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎస్ విధానం వలన రిటైర్మెంట్ తర్వాత వచ్చే నామమాత్ర పెన్షన్‌తో వృద్దాప్యంలో పూట గడవడమే కష్టంగా మారుతుందని,ఇలాంటి దుస్థితిలో ఉచిత ఆరోగ్య భద్రత కల్పించకుండా తమ జీతాల నుండి 1.5% చందా వసూలు చేయడం దారుణం అన్నారు. పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ఉచిత ఆరోగ్య బీమా కల్పిస్తేనే రాష్ట్రంలోని ఉద్యోగులు సమ్మతి తెలుపుతారన్నారు. ఉద్యోగుల తరపున ప్రతినిధి లేకపోవడం వలన అన్యాయం జరుగుతుందని, తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలన్నారు. ఈ సమావేశంలో ఉద్యోగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ సమాన హక్కులు: సిఐ ఉపేందర్

**ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:** ప్రజలందరూ రాజ్యాంగం కల్పించిన హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని,సమాజంలో అస్పృశ్యత నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిద్దిపేట టూటౌన్ సిఐ ఉపేందర్ పిలుపునిచ్చారు. శనివారం సిద్దిపేట అర్బన్ మండలం మందపల్లి గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కుల వివక్షకు తావు లేకుండా,అందరు సోదర భావంతో మెలగాలన్నారు. చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండడం వలన నేరాలను అదుపు చేయవచ్చని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిపిఒ కరుణాకర్,పంచాయతీ కార్యదర్శి భవాని,ఉపసర్పంచ్ బర్రె కిష్టయ్య,వార్డు మెంబర్లు,ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తాం: సర్పంచ్

**ప్రజాపక్షం/బెజ్జంకి:** గ్రామంలో నెలకొన సమస్యలనుపరిష్కరించేందుకు పాలకవర్గ సభ్యులతో కలిసి గ్రామస్తుల సహకారంతో గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని సర్పంచ్ బైర మానస రాజేందర్ అన్నారు. శనివారం గ్రామంలోని రైతు వేదిక కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. ఈ సంధర్భంగా గ్రామంలోని పారిశుద్ధ పనుల్లో భాగంగా వీధీ దీపాలు, మురికి కాల్వలు, రోడ్డుకి ఇరువైపుల పిచ్చి మొక్కలను తొలగించడం, దోమల నివారణకు స్ప్రే చేయడం, తాగు నీటి సమస్యను తీర్చడం వంటి పనులపై చర్చించారు. అంతే కాకుండా గ్రామ పంచాయితీ నూతన భవనం,అంగన్వాడీ కేంద్రాలు, వంటశాల, పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను వేగవంతం చేయడం వంటి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దీటి బాల్‌నర్సు, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కారు వ్యాన్ ఢీ

## భర్త మృతి భార్యకు తీవ్ర గాయాలు..

**ప్రజాపక్షం/కొండపాక:** కారు డీసీఎం వ్యాన్ ఢీ కొట్టుకోవడంతో వ్యక్తి మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన కొండపాకా శివారులోని ఇంజనీరింగ్ కళాశాల రాజీవ్ రహదారి వద్ద శనివారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు రాజీవ్ రహదారి రోడ్డు రమమ్మతు పనులు జరుగుతుండటంతో మెదక్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద వన్ వే చేశారు.దాంతో హైదరాబాద్ వైసు వెళ్తున్న డీసీఎం వ్యాన్ హైదరాబాద్ నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న కారు ఎదురెదురుగా ఢీ కొట్టుకున్నాయి.దాంతో కారులో ఉన్న బెల్లంపల్లికి చెందిన అబ్దుల్ రఫీ (45) అక్కడికక్కడే మృతి చెందగా ఆయన భార్య మజ్జుర్ బేగంకు తీవ్ర గాయాలయ్యాయి.మృతుడు సింగరేణి ఉద్యోగి.భార్యభర్తలు ఇద్దరు హైదరాబాద్ వెళ్ళి తురుగు ప్రయాణంలో ఘటన చోటు చేసుకుంది.సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకోని ప్రమాదానికి కారణమైన వాహనాలను తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చేశారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కూకునూర్‌పల్లి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు



**ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:** కొండపాక మండలం సిర్సినగండ్ల నుండి సిద్దిపేటకు బైక్‌పై వస్తుండగా సిద్దిపేట అర్బన్ మండలం పోన్నాల గ్రామ శివారులో చెట్టుకు గుద్దుకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా ఇద్దరికీ గాయాలైయ్యాలని సిద్దిపేట త్రీటౌన్ ఇన్స్‌పెక్టర్ టి లక్ష్మి బాబు శనివారం తెలిపారు. త్రీటౌన్ ఇన్స్‌పెక్టర్ టి లక్ష్మి బాబు తెలిపిన వివరాల ప్రకారం కొండపాక మండలం విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన గౌడుగు ఆంజనేయులు(23) గణేశ్,నవీన్,ప్రశాంత్‌లు సిద్దిపేటలో సంట్రింగ్ పని చేస్తున్నారని,నిన్నటిరోజు 27/02/2026 నాడు సిద్దిపేటలో పని ముగించుకొని ఇంటికి చేరుకొగా,వారితో పని చేసిన సహచరుడు సిర్సినగండ్ల గ్రామానికి చెందిన కోడిశాల నాగరాజు(25) వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు త్రాగినాడని తెలియగా నవీన్,గణేశ్,ఆంజనేయులు సిర్సినగండ్ల గ్రామానికి చేరుకొని,పురుగుల మందు త్రాగిన నాగరాజును నవీన్,ప్రశాంత్ కలిసి సిద్దిపేటకు తీసుకెళ్లగా,వెనకాల మరొక బైక్‌పై గౌడుగు ఆంజనేయులు,సిర్సినగండ్ల గ్రామానికి చెందిన గణేశ్,పరమేశ్‌లు కలిసి సిద్దిపేటకు వెళ్లుచుండగామార్గమధ్యంలో పోన్నాల శివారులోని ఆయిల్‌మిల్ వద్దకు చేరుకోగానే సాయంత్రం సుమారు 6 గంటల సమయంలోబైక్ నడుపుతున్న ఆంజనేయులు మోటర్‌సైకిల్‌ను అతివేగంగా,అజాగ్రత్తగా నడిపి రోడ్డు ప్రక్కన గల చెట్టును ఢీకొట్టడంతో ముగ్గిరికీ బలమైన గాయాలయ్యాయన్నారు. సిద్దిపేట ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆంజనేయులు చనిపోగా,గాయపడిన గణేశ్‌ను హైదరాబాద్ కేర్ ఆసుపత్రికి,పరమేశ్‌ను సిద్దిపేటలోగల సిద్దార్థ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారన్నారు. మృతుని తమ్ముడు గౌడుగు అనిల్ ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసే వేదిక వైజ్ఞానిక ప్రదర్శన



**ప్రజాపక్షం/మద్దూరు:** పాఠశాలలు, కళాశాలలు విద్యార్థుల ర్యాంకుల, మార్కులపైనే దృష్టి పెట్టడం సబబ్బు కాదని మద్దూరు మండల విద్యాధికారి వరదరాజు అన్నరు. మద్దూరు మండల కేంద్రంలోని పిఎం శ్రీ మోడల్ స్కూల్‌లో మరియు రేబర్తి హైస్కూల్లో శనివారం రోజున జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాల విద్యార్థులు ఎర్పాటు చేసిన ఎగ్స్ బిట్స్ ప్రధర్శనలను పాధ్యాయులతో కలసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట నరేందర్‌రెడ్డి, రేబర్తి ఇన్‌చార్చి ప్రధానోపాధ్యాయులు బాకీ చంద్రబాను సైన్స్ టీచర్లతో కలసి ఆశక్తిగా తిలకిచారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఈ వైజ్ఞానిక ప్రదర్శన విద్యర్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసే మంచి వేదిక అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యర్థుల సంఖ్య పెరుగుతోందని విద్యర్థుల జిజ్ఞాసను తెలుసుకుని వారిని ప్రోత్సహించడంలో, పిల్లలకు సామాజిక బాధ్యతను నేర్పించండంలో ఉపాద్యాయులు, పిల్లల తల్లిదండ్రులు ప్రముఖ పాత్రను పోషించాలని కోరారు. విద్యార్థుల దాగిఉన్న ఆలోచనలకు ఓ రూపం ఇలాంటి ప్రదర్శనలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయూలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గోన్నారు.

# ''తహసీల్ధార్ కార్యాలయంలో తులం బంగారం రగడ''



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీగా ప్రకటించిన ''కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంలో భాగంగా పెళ్లికూతురికి తులం బంగారం'' పంపిణీ చేయకపోవడంపై ధూల్మిట్ట మండలకేంద్రంలోని తహశీల్ధార్ కార్యలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపీణీలో బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మద్య గోడవ జరిగింది. దీనిపై జనగామ ఎంఎల్ఏ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్పందిస్తూ, ధూల్మిట్ట, మద్దూరు మండలాల ఆడబిడ్డల తరుపున అసెంబ్లీలో తులం బంగారంపై ప్రశ్నిస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు మాట్లాడుతామని, ఎన్నికల తరువాత రాజకీయాలకు అతీతంగా ప్రజల అవసరాలు, సౌకర్యాలపై దృష్టి పెడతానని పల్లా తెలిపారు. నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవలను అందించాలని పల్లా కోరారు. అనంతరం ధూల్మిట్ట గ్రామ సర్పంచ్ గునుకుల లీల జగన్‌మోహన్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లతో కలసి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈసందర్భంగా ఎమ్మేల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా జనగామ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి అరోగ్యం విషయంలో తన పూర్తి సమకారం అందిస్తానని, తన సొంత నిలిమా హాస్పిటల్ ద్వార ఉచిత వైద్యం అందించడంతో పాటుగా, రాష్ట్రంలోని ఇతర హాస్పిటల్స్‌లలో చికిత్స పొంది అధిక కర్చులు చేసుకున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వార, మరికొందరికి ఎల్‌ఓసీలను అందిస్తూ, జనగామాను ఆరోగ్య నియోజకవర్గంగా ఉండేందకు కృషిచేస్తున్నట్లు ఎమ్మేల్యే పల్లా తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాకర్ యాదవ్, రమేష్, రాజు, పద్మావెంకట్‌గౌడ్,యాదగిరి, మేక సంతోష్, చెప్యాల అనిల్, తాజా వార్డు సభ్యులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తమ నీటి శుద్ధీకరణలో వడ్లూర్ ఎంపిక

**ప్రజాపక్షం/బెజ్జంకి:** ఉత్తమ నీటి శుద్దికరణకు మండల పరిధిలోని వడ్లూర్ గ్రామం ఎన్నికైనట్లు సర్పంచ్ పులి రమేష్ గౌడ్ శనివారం తెలిపారు.వరంగల్‌లో బాలవికాస కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ వాటర్ ప్లాంట్ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంలో తెలంగాణ మొత్తంలో 1600 ప్లాంట్‌లు ఉండగా అందులో నుండి 32 వాటర్ ప్లాంట్‌లను ఎన్నుకోగా వడ్లూర్ గ్రామం 10వ స్థానంలో నిలిచిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్షత చట్ట విరుద్ధం

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** అంటరానితనం, కులవివక్షత ప్రదర్శించడం చట్టవిరుద్దమని అర్ఐ ఫాహెద్ అన్నారు. మండల పరిధిలోని చాట్లపల్లిలో శనివారం ఆయన పోలీసులతో కలిసి పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరుడికి సమాన హక్కులున్నాయని తెలిపారు. గ్రామాలలో ఎస్సీ, ఎస్టీలను చిన్న చూపు చూడటం, కుల వివక్షత ప్రదర్శించడం చట్ట విరుద్దమని హెచ్చరించారు. ప్రతి వ్యక్తి సమాన హక్కులతో జీవించాలని సూచించారు. ఎస్సీ,ఎస్టీలపై వివక్ష చూపినట్లయితే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసులు నమోదు ఆవుతాయని పేర్కొన్నారు.

# మార్కండేయ స్వామి ఆశీస్సులు ప్రజందరిపై ఉండాలి

**ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:** సిద్దిపేట పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న ధ్వజస్థంభ ప్రతిష్టా మహోత్సవ వేడుకల్లో వంగ రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని శనివారం ప్రత్యేక పూజలు నిర్వమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలు మన సంస్కృతి,సంప్రాదాయాలకు ప్రతీకలని,సమాజంలో ఐక్యతను,ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని పేర్కోన్నారు. శ్రీ మార్కండేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ధ్వజస్థంభ ప్రతిష్టా కార్యక్రమానికి ఆయన 25వేల రూపాయలను విరాళంగా అందజేశారు. అలాగే నంగునూర్ మండలం మైసంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ పెద్దమ్మ తల్లి వార్షికోత్సవంలో వంగ రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ముదిరాజ్ సంఘం నాయకులు,మహిళలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ పెద్దమ్మతల్లి ఆశీస్సులతో నిరంతరం సేవచేసే భాగ్యం కల్పించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామ ప్రజల కష్టసుఖాలలో ఎల్లప్పుడూ అండగా ఉంటానని,వారి అబివృద్ధి కోసం తన వంతు కృషి కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. వార్షికోత్సవ వేడుకలకు వంగ రాజేశ్వర్‌రెడ్డి తనవంతు సహాయంగా 15వేల రూపాయలను విరాళంగా అందజేశారు. గ్రామ పెద్దలు,యువత,మహిళలు పాల్గోన్నారు.

# పిల్లలకు చదువతో పాటు ఆట పాట ఎంతో ఆవసరం

**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** పిల్లలకు చదువుతో పాటు అట పాట మన సంప్రదాయం పట్ల ఆవగాహన కలిగి ఉండటం ఎంతో ఆవసరమని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి కొమురయ్య అన్నారు. శనివారం అమె పట్టణంలోని సి వి రామన్ ఇంగ్లీస్ మీడియం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కల్చరల్ మరియు స్పోర్స్ డే నిర్వహించిన కార్యక్రమానికి అమె ముఖ్య ఆతిధిగా హాజరై మాట్లాడుతూ నేడు పెరుగుతున్న పోటి ప్రపంచంలో ప్రతి విద్యర్థిని విద్యార్థులు కష్టపడి చదవాలని , చదువు కంప్యూటర్ శిక్షణ , సైన్సిస్ పట్ల ఆవగాహన తో పాటు మన సాంస్కృత సంప్రదాయాలతో ఆట పాట చాల ఆవసరమని అన్నారు. ఆట పాటలతో పాటు శరీరక దేహదారుఢ్యం పెరుగుతుందని అన్నారు. మీరు మన సంప్రదాయాల్లో చూపించిన శివతాండం, తెలంగాణ సంప్రదాయం ,జానపద కళాసాహిత్యం , నృత్యాలు నాటికలు ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుందని ఆన్నారు. ఈ ప్రదర్శనల వల్ల విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ , నైపున్యం ప్రపంచానికి చాటి చెప్పిన వారుఆవుతారని అన్నారు. .త్వరలో జరుగ బోవు పదవతరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు మన హుస్నాబాద్‌కు మంచి పేరు తెవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యయులు కాయిత నారయణరెడ్డి, వైస్‌చైర్‌పర్సన్ చిత్తారి పద్మరవిందర్, కౌన్సిలర్లు మంజుల, బత్తుల స్వరూప, రమాదేవి, చంటి, పాఠశాల ఉపాధ్యయ బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురిని శాలువతో సత్కరించారు.

## కవితను కలిసిన కొట్టాల యాదగిరి



ప్రజాపక్షం/గజ్వేల్ : లిక్కర్ కుంభకోణం నుండి నిర్దోషిగా బయట పడిన జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవితను శనివారం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిసి హర్షం వ్యక్తం చేశారు. అక్రమ కేసుతో అనగదొక్కాలని ప్రయత్నించినప్పటికీ చివరకు న్యాయమే గెలిచిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై ప్రజలను చైతన్యం చేయడంతో పాటు అహంకార ధోరణితో వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీ, అక్రమంగా సిబిఐచే కేసులు నమోదు చేయించిన కేంద్రం లోని బిజెపి సర్కార్ కు తగిన బుద్ధి చెప్తామని చెప్పారు. అంతేకాకుండా రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి బలోపేతం కావాలని, బీసీలకు వివిధ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ సాధన లక్ష్యంగా జాగృతి శ్రేణులు కృత నిశ్చయంతో పనిచేయాలని ఆకాంక్షించారు.

## జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు




ప్రజాపక్షం/నిజాంపేట్ : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలోని రిషిక్ స్కూల్లో శనివారం సైన్స్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.స్వామి, భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, మనం చేసే ప్రతి పనిలోనూ సైన్స్ అంతర్లీనంగా ఉంటుందని పేర్కొన్నారు. సైన్స్ లేనిదే ప్రపంచంలో ఏ పని జరగదని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకొని మంచి జ్ఞానాన్ని సంపాదించాలన్నారు అనంతరం పాఠశాల విద్యార్థులకు సైన్స్ అంశాలపై ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయురాలు సంధ్య ఉపాధ్యాయురాలు స్వప్న, భాగ్యలక్ష్మి, స్వప్న, లావణ్య, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## చల్మెడ ప్రాథమిక పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం

ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండల పరిధిలో చల్మెడ ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజున స్వయం పాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 5వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులై పాఠశాల విధులను నిర్వహించారు. వీరిలో డిఇఒగా దీక్షిత్, ఎంఇఒగా ప్రణవి, ప్రధానోపాధ్యాయులుగా వర్షిత్, పిఇటిగా వికాస్ మహిళా ఉపాధ్యాయులుగా చైత్ర, ప్రత్యూష, ప్రణవి, శ్రీ వర్షిని, ఇందు, కీర్తన, అవంతిక ఉపాధ్యాయులుగా రేవంత్, ప్రణీత్, జతిన్, అయాన్ అటెండర్ గా ప్రణయ్ తమ విధులు నిర్వహించారు. వారి వారికి ఇచ్చిన పాఠ్యాంశాలను విద్యార్థులకు వివరంగా రోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులైన



విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్, ఉపాధ్యాయ బృందంలో మోహన్, మమత, నవీన్ రత్నాకర్, జ్యోతిలక్ష్మి, శ్రీలత, మమత పాల్గొన్నారు.

## నేడు 'బివిఆర్ఐటి'లో బగ్గిల ఫైనల్ పోటీలు




ప్రజాపక్షం/నర్సాపూర్ : నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న మెకానికల్ బాజా సే ఇండియా 2026 మూడవరోజు శనివారం వివిధ విభాగాల్లో పోటీ పరీక్షలు ఉత్కంఠభరితంగా కొనసాగాయని, ఎం బాజా సే ఇండియా కన్వీనర్ శ్రీ అలీ సయ్యద్, జాయింట్ కన్వీనర్ డాక్టర్ వేముల మురళికృష్ణ తెలిపారు. మూడోవ రోజు ఉత్సాహభరిత వాతావరణంలో విద్యార్థులు తమ ఇంజనీరింగ్ నైపుణ్యాలను టెక్నికల్ ఇన్స్పెక్షన్, బ్రేక్ టెస్ట్ ప్రక్రియలతో సాగింది. వాహనాలు భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అన్నదాన్ని కఠినంగా పరిశీలించారు. డైనమిక్ ఈవెంట్స్ లో యాక్సిలరేషన్, స్లెడ్ పుల్, మాన్యువరబిలిటీ, స్పెషాలిటీ ఈవెంట్స్ ప్రధానంగా సాగాయి. సాయంత్రం వరకు 42 వాహనాలు టెక్నికల్ ఇన్స్పెక్షన్ విజయవంతంగా పూర్తి చేయగా, 35 వాహనాలు బ్రేక్ టెస్టులో ఉత్తీర్ణులై డైనమిక్ రౌండ్స్ కు అర్హత సాధించాయి. ఈ పోటీల్లో భద్రతా పరీక్షలు పోటీ నాణ్యతను, విశ్వసనీయతను నిర్ధారించే కీలక పరీక్షలన్నీ నిర్వహించటం జరిగింది. ఆదివారం ఫైనల్ రేసింగ్ కోసం బగ్గీలు అన్ని సిద్ధమైనాయి. బి.వి.ఆర్ ఐటీలో ఆదివారం ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు బగ్గిల వాహనాల ఫైనల్ రేసింగ్ పోటీలు జరగనున్నాయి. ఇందులో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రధానం ప్రధానం చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. అయితే క్లాస్ రూమ్ లో వెలుపల విద్య అనుభవాధారిత అభ్యాస విధానం అనే అంశంపై నిర్వహించిన ప్యానెల్ చర్చలో నామ్టెక్ డైరెక్టర్ డా॥ కె.సి.వోరా మోడరేటర్ గా వ్యవహరించారు. ఈ చర్చలో ఐఐటీ హైదరాబాద్ అకాడెమిక్ డీన్ ప్రొఫసర్ అశోక్ కుమార్ పాండే, ఐఐటీ తిరుపతి ప్రొఫసర్ ఆఫ్ ప్రాక్టీస్ వి.ఆర్.గణేశన్, ఖాట్మండు విశ్వవిద్యాలయం ప్రొఫసర్ గోకర్ణ పాడెల్, ఆటోమోటివ్ స్కిల్స్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ప్రతినిధి గరిమా ఝాంబ్, మ్యాథ్వర్క్స్ మేనేజర్ డా॥ వీర్ అలక్షేంద్ర, గ్రావ్టన్ మోటార్స్ వ్యవస్థాపకుడు పర్సురామ్ పాక, సే ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అజయ్ నాయర్, టీవీఎస్ మోటార్ కంపెనీ ప్రోగ్రామ్ మేనేజర్ పద్మేష్ సేవ్డా పాల్గొన్నారు. అకాడమియా, పరిశ్రమ మధ్య గ్యాప్ను తగ్గిస్తూ, విద్యార్థులకు పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలను అందించే అనుభవాధారిత వేదికల ప్రాముఖ్యతపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బివి రాజు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దూబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్, బాలాజీ సుబ్రమణ్యం, చెర్మన్, ఆర్గనైజింగ్ కమిటీ, డాక్టర్ కె.సి.వోరా, బాజా సే ఇండియా సలహాదారు. యం బాజా సే ఇండియా మేనేజర్, బి.బాపిరాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ టిఎల్ఎన్ సురేష్ పాల్గొన్నారు.

## విద్యాశాఖ ఆధ్వర్యంలో మోడల్ ఐక్యరాజ్య సమితి

ప్రజాపక్షం / మెదక్ : మెదక్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సోషల్ ఫోరమ్ సహకారంతో మోడల్ ఐక్యరాజ్య సమితి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా అడిషనల్ కలెక్టర్ నగేష్, డిఇఒ విజయ, జెడ్పి సిఇఒ ఎల్లయ్య, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుదర్శనమూర్తి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, హవెలి ఘనపూర్ ఎంఇఒ మధుమోహన్, సిఎంఒ రాజు, ఎఎస్ఒ నవీన్ హాజరయ్యారు. న్యాయ నిర్ణేతలుగా ఎంఇఒ శంకర్, ప్రధానోపాధ్యాయులు రఘు వర్ధన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డిలు, చైర్మన్ రవి బాబు, వైస్ చైర్మన్ నర్సింలు, అనుసంధాన కర్తగా ప్రభాకర్, సూపర్వైజర్లు గా దేవి సింగ్, సత్యనారాయణ, ప్రసాద్ రెడ్డి, ప్రశాంత, భూలి బాయి, సంగీత, సుజాత వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లాలోని 28 పీఎం శ్రీ పాఠశాల నుండి ఇద్దరు ఇద్దరు విద్యార్థుల చొప్పున 56 దేశాల ప్రతినిధులుగా పాల్గొని, ఆ దేశాల తరపున చర్చలో



పాల్గొన్నారు. 10 పాఠశాలల నుండి జర్నలిస్టులుగా పది మంది విద్యార్థులు వ్యవహరించారు. సమావేశంలో పాల్గొని ప్రసంగించినటువంటి విద్యార్థులను 11 మందిని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపడం జరిగిందని ఎఎంఒ సుదర్శనమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్, స్వరూప రాణి, కిషన్ ప్రసాద్, లింగం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మతల్లి జాతర మహోత్సవాలు

ప్రజాపక్షం/శివ్వంపేట : మండల పరిధిలోని అల్లీపూర్ గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మతల్లి జాతర మహోత్సవాలకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి శనివారం మండల కాంగ్రెస్ నాయకులతో కలసి జాతర ఉత్సవాలకు హాజరై దేవాలయంలో అమ్మవారిని దర్శించుకకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తరువాత రూప్లతండా గ్రా పంచాయతీ పాంద్యతండా కాట్రోత్ బుజ్జి అల్లీపూర్ గ్రామానికి చెందిన సంద భిక్షపతిలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వం నుంచి కేటాయించిన రూ. 5లక్షల ఆర్థికసాయంతో తమ ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకున్నారు. ఈ గృహ ప్రవేశానికి హాజరై లబ్ధిదారులకు పట్టు వస్త్రాలు పెట్టి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్, మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్‌గౌడ్‌లు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతి కల నేరవేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీశైలంయాదవ్, రాధాకృష్ణ, రూప్లతండా సర్పంచ్ కిషన్‌నాయక్, అల్లీపూర్ సర్పంచ్ చింతల కుమార్, మన్నె శ్రీనివాస్, వెంకటేష్, చిన్న కృష్ణ, బాలరాజు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## మోసంచేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని వినతి

ప్రజాపక్షం/రామాయంపేటః తప్పుడు కుల ధృవీకరణ పత్రాలతో ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టించి మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని శనివారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసినట్లు పట్టణానికి చెందిన దోమకొండ వెంకటేశం తెలిపారు. 2001లో జరిగిన పంచాయతి ఎన్నికల్లో బిసి అభ్యర్థిగా, 2006లో జరిగిన ఎన్నికల్లో బిసి అభ్యర్థిగా, 2013లో జరిగిన ఎన్నికల్లో ఎస్సి సర్టిఫికెట్‌తో పోటీ చేసిన చంద్రప్రతాప్ ఎస్సి సర్టిఫికెట్‌ను రద్దు చేయాలని, తప్పుడు ధృవీకరణ పత్రాలతో అధికారులను మోసం చేసిన అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఉన్నతాదికారులచే పూర్తిస్థాయి విచారణ జరిపి ఏ కులానికి చెందిన వ్యక్తో అదే కులానికి సంబందించిన సర్టిఫికెట్‌ను ఇవ్వాలని కోరారు. బీసీ రిజర్వేషన్ వస్తే బీసీ అభ్యర్థిగా, ఎస్సి రిజర్వేషన్ వస్తే ఎస్సి అభ్యర్థిగా పోటీ చేస్తూ ఎన్నికల సంఘంతో పాటు రాజ్యాంగాన్ని మోసం చేస్తున్న చంద్రప్రతాప్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## చెరువులో పడి బాలుడు మృతి

ప్రజాపక్షం/కొల్చారం : ప్రమాదవశాత్తు చెరువులో పడి బాలుడు మృతి చెందిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కొల్చారం మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సార వెంకటేశం వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. ఇతనికి ఇద్దరు కుమారులు. చిన్న కొడుకు సారా తనీష్ వయసు నాలుగు సంవత్సరాలు శుక్రవారం నాడు మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంటి నుండి ఆటలు ఆడుకోవడానికి అని బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు తనీష్ గురించి తన కుటుంబ సభ్యులు గ్రామంలో అంతట వెతికిన ఎలాంటి ఆచూకీ తెలియలేదు. శనివారం ఉదయం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దూదేకుల యాదుల్ సారా అనే వ్యక్తి వెంకటేశం వద్దకు వచ్చి నీ చిన్న కొడుకు తనీష్ మన గ్రామ సంద్రుకుంట చెరువు నందు చనిపోయి నీటిపై తేలియున్నాడని తెలుపగా వెంటనే తన కుటుంబ సభ్యులు సంద్రుకుంట చెరువు వద్దకు వెళ్లి చూడగా కొడుకు సారా తనీష్ నీటిలో పడి చనిపోయి పైకి తేలి ఉన్నాడు. కొల్చారం ఎస్ఐ అహ్మద్ మొహీనుద్దిన్ సంఘటన స్థలానికి చేరుకొని మృతుని తండ్రి సారా వెంకటేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## నాల్గో రోజు ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

ప్రజాపక్షం/మెదక్ : ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో భాగంగా నాల్గవ రోజు శనివారం రెండవ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్షలు మెదక్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసిందని ఇంటర్మీడియట్ విద్యాధికారి మాధవి తెలిపారు. రెండవ సంవత్సర పరీక్షలలో జనరల్ విభాగంలో 4869 మందికి గాను 4799 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. ఒకేషనల్ విభాగంలో 540 మందికి గాను 525 మంది విద్యార్థులు హాజరయ్యారని అన్నారు. జిల్లాలో 98.42 శాతంగా హాజరు నమోదైందన్నారు. ఈ సంవత్సరం ఐదు నిమిషాలు నిబంధన అమలులో ఉండటంతో విద్యార్థులందరూ సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారని పేర్కొన్నారు. జిల్లాలో ఇంటర్ పరీక్షా కేంద్రాలను జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం పర్యవేక్షించారని ఆమె తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి.. నాచగిరి ఆహ్వాన పత్రిక అందజేత



ప్రజాపక్షం / గజ్వేల్ : తెలంగాణ జిల్లాల్లో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న నాచగిరి శ్రీలక్ష్మి నృసింహ క్షేత్ర నవాహ్నిక బ్రహ్మోత్సవాలు మార్చి 8వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరగనుండగా, శనివారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డికి ఆలయ కమిటీ ఆహ్వాన పత్రిక అందజేసింది. పాలక మండలి అధ్యక్షులు రవీందర్ గుప్త, ఆలయ కార్య నిర్వహణ అధికారి రంగాచారి, వేద పండితులు కృష్ణమాచారి, గోపాలకృష్ణ శర్మ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక, స్వామివారి ప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు నాగరాజు గుప్త, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.